


epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 157 | 30-08-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## నేపాల్ వరదల్లో మరో విషాదం

నేపాల్‌లో బీభత్సం సృష్టించిన ఆకస్మిక వరదల్లో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ గల్లంతైంది. ఆయన వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేపాల్‌కు వెళ్లినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనతో సంబంధాలు తెగిపోయాయని, ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో కలిసి గాలిస్తున్నామని తెలిపింది. గోపిశెట్టి కుటుంబ సభ్యులతో సంస్థ సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది.



2 లో..

## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు.



## క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు

జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ క్రీడాభిమానులకు శుభాకాంక్షలు చెప్పారు. యువతరానికి స్ఫూర్తిగా నిలవడంలో క్రీడల ప్రాధాన్యత ను పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన ప్రతి క్రీడాకారుడిని ప్రశంసించారు. మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పించారు. అలాగే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు.

## నీట్ పీజీ పరీక్ష.. హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్,

నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో విషాదం నెలకొంది. నీట్ పీజీ అభ్యర్థిని ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని అపరాజిత




హాస్టల్‌లో ఉంటూ నీట్ పీజీకి ప్రిపేర్ అవుతున్న యువతి విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. రేపే(ఆదివారం) నీట్ పీజీ పరీక్ష అనగా.. మనస్తాపంతో కర్నూలుకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని యశ్విత ప్రాణాలు తీసుకుంది. గత ఆరు నెలలుగా యువతి హైదరాబాద్‌లో ఉంటూ 'నీట్ పీజీ' పరీక్షకు ప్రిపేర్ అవుతోంది. మృతురాలు కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె.

## సీఎం విజయ్ ఆకస్మిక తనిఖీ.. జైలులో ఖైదీలతో నేరుగా మాట్లాడి..

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ శుక్రవారం చెన్నై సమీపంలోని పుఝల్ సెంట్రల్ జైలులో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జైలు



సదుపాయాలు, ఖైదీలకు అందుతున్న వైద్యం, ఆహారం, విద్య, వృత్తి శిక్షణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి అవసరాలు, సమస్యలను కూడా తెలుసుకున్నారు. పుఝల్ సెంట్రల్ ప్రిజన్-1లోని పలు విభాగాలను సీఎం విజయ్ పరిశీలించారు.

# సర్ గడువు పొడిగించాలి

- మరో 4 వారాలు పెంచాలి
- సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేవు
- 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోంది
- ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయి
- నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దు
- హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలి
- అదనపు ఈఆర్‌వోలను నియమించాలి
- సీఈసీకి సీఎం రేవంత్ లేఖ



వార్త 2లో

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు.

## నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

- పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం
- గ్రామాల్లో సమస్యలపై నేరుగా తెలుసుకున్న మంత్రి
- అక్కడిక్కడే పలువురు అధికారులకు ఆదేశాలు



6



2

## తెలంగాణ క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలి: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు



2

సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈరోజు(శని వారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. నమోదు అయినట్లు తెలిపారు.

## తలక్రిందులుగా తపస్సు చేసినా.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి పొంగులేటి

2





2

## మధ్య ఆసియాపై భారత్ ఫోకస్.. మోదీ కీలక పర్యటన

# సర్ గడువు పొడిగించాలి

### మరో 4 వారాలు పెంచాలి
### సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేవు
### 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోంది
### ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయి
### నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దు
### హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలి
### అదనపు ఈఆర్‌వోలను నియమించాలి
### సీఈసీకి సీఎం రేవంత్ లేఖ

**హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి**

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని కోరారు.

# నేపాల్ వరదల్లో మరో విషాదం

### ఆచూకీ లేని ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సిఇవో
### లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ కోసం ముమ్మర గాలింపు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

నేపాల్‌లో బీభత్సం సృష్టించిన ఆకస్మిక వరదల్లో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ గల్లంతైంది. ఆయన వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేపాల్‌కు వెళ్లినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనతో సంబంధాలు తెగిపోయాయని, ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో కలిసి గాలిస్తున్నామని తెలిపింది. గోపిశెట్టి కుటుంబ సభ్యులతో సంస్థ సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. కాగా.. నేపాల్–చైనా సరిహద్దు ప్రాంతంలో ఈ నెల 26న సంభవించిన జల ప్రళయంలో పలు రహదారులు, వంతెనలు, భవనాలు కొట్టుకుపోయాయి. ముఖ్యంగా నేపాల్‌లోని రసువా జిల్లా, చైనాలోని టిబెట్ ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లింది. సహాయక చర్యలకు ప్రతికూల వాతావరణం, దెబ్బతిన్న రవాణా, సమాచార వ్యవస్థలు సవాలుగా మారాయి. ఈ విపత్తు కారణంగా వందలాది మంది భారతీయుల ఆచూకీ గల్లంతైనట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. సుమారు 320 మంది భారతీయులు ఇంకా అందుబాటులోకి రాలేదని వెల్లడించింది. అటు చైనాలో సుమారు 400 మంది భారతీయులు చిక్కుకున్నప్పటికీ సురక్షితంగా ఉన్నారంది. ఆయా కుటుంబ సభ్యులు వారితో కాంటాక్ట్‌లో ఉన్నారని తెలిపింది. చైనా వైపు చిక్కుకున్న వారిలో కొంతమంది ఇప్పటికే నేపాల్‌కు చేరుకున్నారు. తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులు కూడా సురక్షితంగా ఢిల్లీ చేరుకున్నారు. నేపాల్‌లో సహాయక చర్యలు కొనసాగుతుండగా, గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం భారత దౌత్య అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గోపిశెట్టి ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్‌కు నాయకత్వం వహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యూహరచన, సాంకేతికత, కార్యకలాపాలు, డిజిటల్ పరివర్తనలో సలహాదారుడిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇన్ఫోసిస్‌లో గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్‌గా, యాక్సెంచర్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

# నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

### తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షితంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

# క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ,**

జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ క్రీడాభిమానులకు శుభాకాంక్షలు చెప్పారు. యువతరానికి స్ఫూర్తిగా నిలవడంలో క్రీడల ప్రాధాన్యతను పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన ప్రతి క్రీడాకారుడిని ప్రశంసించారు. మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పించారు. అలాగే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. ప్రతి క్రీడాకారుడికి.. మీ అంకితభావం, అభిరుచి, పట్టుదల అందరికీ గర్వకారణం. తరతరాలకు స్ఫూర్తినిచ్చే ప్రతిభావంతుడైన దిగ్గజ మేజర్ ధ్యాన్ చంద్‌కు నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. క్రీడలు అంటే కేవలం గెలవడం మాత్రమే కాదని నేనెప్పుడూ నమ్ముతా. కలలు కనడం, కష్టపడటం, ఎదురుదెబ్బలను తట్టుకొని ముందుకు సాగడం నేర్పిస్తాయి. జాతీయ క్రీడాదినోత్సవం నాడు యువతను మరింత ఎక్కువగా గేమ్స్ ఆడేలా ప్రోత్సహిద్దాం క్రికెటర్ శిఖర్ ధావన్ అన్నారు.

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

### పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం
### గ్రామాల్లో సమస్యలపై నేరుగా తెలుసుకున్న మంత్రి
### అక్కడికక్కడే పలువురు అధికారులకు ఆదేశాలు



**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

పల్లె పల్లెకు పొన్నం అన్న,పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి





మండలం దండేపల్లి గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దండేపల్లికి నూతన గ్రామ పంచాయతీ భవనం, వీఓ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు, పలు ప్రధాన రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న కాలువ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, నీటి సంరక్షణకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. ÷–రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు యువత క్రీడల వైపు దృష్టి సారించేలా క్రీడా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దండేపల్లిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నాం. ÷–రజల సమస్యలను స్వయంగా విని, అధికారులతో అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యం. దండేపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఇకపోతే సూరారం గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత.. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో 'ప్లలె ప్లలెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసు కోవడం జరిగింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ప్రజా పాలనలో సూరారం గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు, 475 పెన్షన్లు, 665 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 158 కొత్త రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కళ్యాణలక్ష్మి తదితర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరడం జరిగింది. సూరారం ప్రజల విజ్ఞప్తి మేరకు హుజురాబాద్–హనుమకొండ మధ్య సూరారం మీదుగా ఆర్టీసీ బస్సు నడిపించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. సూరారం–పోలాడ్ పల్లి మధ్య బ్రిడ్జి, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఇప్పటికే సుమారు రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తాం. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాల పరిరక్షణకు సహకరించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు 1,200 స్టీల్ బ్యాంక్ కిట్లు అందించడం జరిగింది. యువత క్రీడల వైపు దృష్టి సారించేలా సూరారం గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రక్రియ కొనసాగుతోంది. ఎలాంటి పైరవీలు అవసరం లేదని స్పష్టం చేయడం జరిగింది. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని కోరడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని తెలియజేయడం జరిగింది.

# సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు: మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈరోజు(శనివారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజనర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పూర్తిగా నియంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణే లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

# తలక్రిందులుగా తపస్సు చేసినా.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి పొంగులేటి

సూర్యాపేట,

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# తెలంగాణ క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలి: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**హైదరాబాద్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు.మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం–1908లోని సెక్షన్ 22–ఏని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్ధిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# మధ్య ఆసియాపై భారత్ ఫోకస్.. మోదీ కీలక పర్యటన

ఇంటర్నెట్ డెస్క్:

మధ్య ఆసియాలో భారత్ వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల పర్యటనకు శనివారం శ్రీకారం చుట్టనున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లలో ఆయన పర్యటించనున్నారు. తొలుత తాష్కెంట్ చేరుకోనున్న మోదీ.. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. అనంతరం బిష్కెక్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) 26వ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు.మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించడమిది నాలుగోసారి. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగనున్నాయి. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ అనుసంధానం, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలపై ఇరుదేశాల నేతలు సమీక్షించనున్నారు. భారత్ 'వికసిత్ భారత్ 2047', ఉజ్బెకిస్థాన్ 'ఉజ్బెకిస్థాన్–2030' అభివృద్ధి లక్ష్యాల మధ్య సహకారానికి ఉన్న అవకాశాలపైనా చర్చించనున్నారు. కాగా.. మధ్య ఆసియాలో భారత్‌కు ఉజ్బెకిస్థాన్ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. వాణిజ్యం, ఇంధనం, ఆరోగ్యం, ఔషధాలు, వ్యవసాయం, రసాయనాలు, యంత్ర పరికరాలు తదితర రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది.ఈ పర్యటనలో భాగంగా తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్మారకాన్ని, మహాత్మా గాంధీ కేంద్రాన్ని మోదీ సందర్శించనున్నారు. ఆ తర్వాత కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌కు వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1న జరిగే ఎస్‌సీఓ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే మూడు అంశాలను భారత్ కీలకంగా ప్రస్తావించనున్నారు. ఈ ఏడాది 25వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటున్న ఎస్‌సీఓలో.. భారత్ 2017 నుంచి పూర్తి సభ్యదేశంగా కొనసాగుతోంది. ఈ సదస్సు సందర్భంగా పలు దేశాధ్యక్షులతో ద్వైపాక్షిక భేటీలూ జరిగే అవకాశముంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ సమావేశం కూడా ఖరారైనట్లు సమాచారం.

# విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా పరిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ హైమావతి

**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 :**

విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా వంటగదిలో మరియు గురుకుల ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి గురుకుల ప్రిన్సిపల్ ను ఆదేశించారు. శనివారం మిరుదొడ్డి మండలంలోని ఆల్వాల్ గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ రోజు మధ్యాహ్నం వంట కోసం వండిన అన్నం, పప్పు, బెండకాయ కూర, రసం, పెరుగులను పరిశీలించారు. కూర నాణ్యత మెరుగుపరచాలని సూచించారు. కామన్ డైట్ మెనూలో భాగంగా గుడ్డు ఎందుకు పెట్టలేదని అడగ్గ సాయంత్రం ఎగ్ బజ్జి పెడతామని, దానికోసం గుడ్లు ఉడకబెడుతున్నట్లు వంట సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు.



కూరగాయలు మంచి నాణ్యమైనవి మాత్రమే వాడాలని, ఆదేశించారు. వంటగది అపరిశుభ్రంగా ఉండడం చూసి అసహనం వ్యక్తం చేస్తూ విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురైతే సహించేది లేదని ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి సమయవేళల్లో ప్రతి రోజూ వంట పూర్తి కాగానే శుభ్రం చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల వద్దకు వెళ్లి పలకరిస్తూ భోజనం ఎలా ఉంది, రుచిగా ఉందా, రోజు మెనూ ప్రకారం పెడుతున్నారా ఆరా తీశారు. రుచిగా ఉందని, మెనూ ప్రకారం పెడుతున్నారని విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. ఆహారం బాగా నమిలి తినాలని, ఆహారం వృధా చెయ్యకూడదని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని విద్యార్థులకు తెలిపారు.

# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు:

## పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి:

**హైదరాబాద్ కరస్పాండెంట్ : ( అక్షర కలం: ఆగస్టు 29,):**



మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి, చైర్మన్ శివసేన రెడ్డి, ఎండి సోనిబాలదేవి, అర్జున అవార్డు గ్రహీత గాయత్రి గోపీచంద్ బ్యాడ్మింటన్ వాళ్లు ఛాంపియన్ కాన్సెప్తక విజేత త్రిష జాలి, ఆసియన్ అథ్లెట్ నందిని అగసర హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, కార్యదర్శి బీమ్ సింగ్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, క్రీడాకారులు కోచ్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చైర్మన్ శివసేనరెడ్డి ఎండి సోనీ బాలాదేవి తో కలిసి ధ్యాన్చంద్ స్మారక" ఖేలో తెలంగాణ హాకీ లీగ్" ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఎల్బీనగర్ నియోజకవర్గం అధిక నిధులుమంజూరు: మధుయాష్కీగౌడ్:

## చంపాపేట డివిజన్ మారుతి నగర్ లో రూ. 1.44 కోట్లతో చేపటనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మల్ రెడ్డి రాంరెడ్డి, మిద్దెల జితేందర్ గార్లతో కలిసి శంకుస్థాపన:

**హైదరాబాద్ కరస్పాండెంట్, ( అక్షర కలం : ఆగస్టు 29)**



సీఎం రేవంత్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పనులకు ప్రత్యేక సహకారం అందిస్తున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. చంపాపేట డివిజన్లోని మారుతీ నగర్ కాలనీలో లో రూ. 1.44 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి,సేవ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ తో కలిసి మధుయాష్కి గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. అభివృద్ధి కోసమని పార్టీ మారిన ఇక్కడి ఎమ్మెల్యే, ఏ అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేశాడని, సూర్యుడి కంటే ముందే లేస్తా అని డైలాగులు మాత్రమే చెప్పుకుంటున్నాడని విమర్శించారు. మూసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి పొందాడే తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. రాజకీయాలకతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే నియోజకవర్గానికి నిధులు మంజూరయ్యాయని బిజెపి మాజీ కార్పొరేటర్లు సైతం పలు వేదికలపై మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు స్పందించి పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ప్రజలు కట్టిన పన్నులను కాళేశ్వరానికి తరలించి కమీషన్లు దండుకొని తిన్నారని, సీఎం రేవంత్ రెడ్డి గారు మాత్రం నగరంలో వసూలు చేసే పన్నులను ఇక్కడి అభివృద్ధి కే ఖర్చు చేస్తున్నారన్నారు. నగరంలో మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు కల్పించేలా కృషి చేస్తున్నామన్నారు. చంపాపేట డివిజన్లో గతంలో వరద ముంపు సమస్యలు ఉంటే, తాము రూ. 5కోట్ల నిధులతో పనులు చేయించి సమస్య తీర్చామన్నారు. డ్రైనేజీ సమస్యలను కూడా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎంపీగా ఈటల రాజేందర్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారు..? అని ప్రశ్నించారు. ూ×= ఫేజ్ -2లో ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దని.. 1,87,000 ఓట్లు నో మ్యాపింగ్ లో ఉన్నాయని, నోటీసులు అందుకునే అందరూ సరైన వివరాలు అందించి ఓట్లు నమోదు చేసుకోగలరని సూచించారు. మల్రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత మధుయాష్కి గౌడ్ గారి సహకారంతో వివిధ నియోజకవర్గంలో రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఎల్బీనగర్ అంటే సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక అభిమానమన్నారు. గత ప్రభుత్వంలో 100 కోట్ల నిధులు కూడా నియోజకవర్గానికి రాలేదని.. అభివృద్ధి పేరిట ఇక్కడి ఎమ్మెల్యే డ్రామాలు ఆడుతుంటాడని విమర్శించారు. మేము మంత్రిగారికి రోడ్లు, అభివృద్ధి విషయాలు చెప్పగానే.. ఎమ్మెల్యే వాటిపై మాట్లాడుతూ. తానే చేస్తున్నట్లు డ్రామాలు చేస్తుంటారని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, సామ రమణారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల రవీందర్ గౌడ్ , మాజీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెగావత్ గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం నిరాహార దీక్ష ---

## - ఫీజు రీయింబర్స్ బకాయిల విడుదలకు డిమాండ్ :



**నారాయణపేట, ఆగస్టు,29(అక్షర కలం)**

నారాయణపేట: పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ భారతీయ జనతా యువమోర్చా (బిజెవైఎం) నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిరాహార దీక్ష నిర్వహించారు. నాయకులు, విద్యార్థులు మరియు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేవైఎం నాయకులు కిరణ్ గౌత్, ఉమేష్ మాత్రం ఒకరోజు నిరాహార దీక్షలో పాల్గొని విద్యార్థుల సమస్యలను ప్రభుత్వము వెంటనే పరిశీలించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్, ఇతర పదాధికారులు, విభాగ నాయకులు మరియు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాన్పులు పెంచాలి

## మహమ్మదాబాద్, గండీడ్, హన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ



ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు సూచించారు. శనివారం మహమ్మదాబాద్, గండీడ్, హన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా టీకాల నిల్వలు, మందుల నిల్వలు, రోగ నిర్ధారణ సేవలు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డుల్లో పరిశుభ్రతను కూడా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ కాన్పుల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గర్భిణులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని ఆరోగ్య సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచాలని డా. శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. రాజు, డా. పులి విద్య, సుభాష్ చంద్రతో పాటు ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# నంగునూర్ మండల కేంద్రంలో పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 29:**

సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు నంగునూర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. నంగునూరు మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. బాణాసంచా పేల్చారు. పూజల హరికృష్ణకు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి పూజల హరికృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రజల కోసం మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.



ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాపోల్ రాజహుదూర్ రెడ్డి, ఎండీ. ఇమ్రాన్, కర్ణకంటి.రవీంద్ర చారి, సర్పంచులు రాధాకృష్ణ, మైపాల్ రెడ్డి, రంగు అశోక్, రంగారెడ్డి, రాజేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, జీవన్ నాయక్, ప్రభాకర్, సామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కాటన్ కనకయ్య,చిన్నఅజ్మత్,వెంకటేష్ రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా దివ్యాంగుల "సమర శంఖారావం"

**హైదరాబాద్ కరస్పాండెంట్: ( అక్షర కలం : ఆగస్టు 29 ):**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, దివ్యాంగుల హక్కుల సాధన కోసం "సమర శంఖారావం" సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు హరీశ్ రావు గారు, తలసాని శ్రీనివాస యాదవ్ గారు, సబితా ఇంద్రా రెడ్డి గారు, మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొని తమ హక్కుల కోసం గళమెత్తారు.

## "దివ్యాంగులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం"

ఎన్నికల ముందు దివ్యాంగులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా దివ్యాంగులను మోసం చేసిందన్నారు. రూ.6,000 దివ్యాంగుల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదు? అని నాయకులు ప్రశ్నించారు. కేసీఆర్ గారి బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. రూ.500గా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ.4,016కు పెంచింది. దివ్యాంగుల రిజర్వేషన్లను పెంచింది. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేసి, వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హామీలు ఇవ్వడంలో ముందుండి, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలోని 5 లక్షలకుపైగా ఉన్న



దివ్యాంగులకు పెన్షన్ బకాయిలు పేరుకుపోయినా, వాటిని చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని నాయకులు మండిపడ్డారు. దివ్యాంగులకు రావాల్సిన పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం!

దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెన్షన్ బకాయిలను తక్షణమే చెల్లించాలని, రూ.6,000 దివ్యాంగుల పెన్షన్ హామీని నెరవేర్చాలని, దివ్యాంగుల హక్కులను, ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు. దివ్యాంగుల హక్కుల సాధన కోసం పోరాటం ఆగదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు, దివ్యాంగులకు న్యాయం జరిగే వరకు ఈ సమర శంఖారావం కొనసాగుతూనే ఉంటుంది అని నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# కాంగ్రెస్‌లో కలుపు మొక్కలు !

**తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు కొత్తేమీ కాదు.. ఇవే మొదలు కాదు..ఇవే చివరికి కూడా కావు. అధికారం ఉంటే ఒక రకమైన కొట్లాట ఉంటుంది. లేకుంటే మరో రకమైన కొట్లాట ఉంటుంది. ఇవన్నీ కూడా ఆధిపత్యపోరులో భాగమే. ఒకరంటే ఒకరికి పడదు. ఒకరంటే ఒకరికి గిట్టదు. ప్రజల పేరు చెప్పి, పథకాల పేరు చెప్పి డంబాచారాలు ప్రచారం చేయడం తప్ప క్షేత్రస్థాయిలో ఏ ఒక్కరు కూడా సమయం వెచ్చించి ప్రజా సమస్యలపై మాట్లాడరు. తాజా పరిణామాలను పరిశీలిస్తే...రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఇప్పుడున్న కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోవడం లేదన్నది ముమ్మాటికి నిజం. రేవంత్ టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి రావడం అన్నదే వారు చూసారు తప్ప కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకుని వచ్చారన్న నిజాన్ని పట్టించుకోరు. అందుకే అడపాదడపా వారు నోరు పారేసుకుంటారు. మేమున్నామని చెప్పుకునే ప్రయత్నం చేస్తుంటారు. మంత్రిగా కొండా సురేఖ పెద్దగా పొడించిందేమీ లేదు. దేవాదాయశాఖలో ఎన్ని గుళ్లుల ఉన్నాయో, ఎంతమంది పూజారులు ఉన్నారో, ఎలాంటి పూజాదిక వ్యవస్థ మనదగ్గర ఉందో ఆమెకు తెలియదు. బ్రోచర్లు విడుదల చేయడం, బోనాలెత్తడం తప్ప ఈ మూడేళ్లలో ఆమె చేసింది శూన్యం. దేవాలయాలు కునారిల్లుతున్నాయి. ధూపదీప నైవేద్యాలు అందడం లేదు. అన్యాక్రాంతం అయిన భూముల్లో ఇంచు భూమి కూడా ఆమె వెనక్కి తీసుకోలేదు. గ్రామాల్లో దేవాలయాల భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి, కొందరు ఏకంగా పట్టాలు చేసుకున్నారు.**

ఉమ్మడి వరగంల్ జిల్లాలోనే ఇలా వందలాది ఎకరాలు ఉంటాయి. జనగామ జిల్లా బచ్చన్నపేట చెన్నకేశవస్వామి దేవాలయ భూములు కౌలు చేస్తున్నవారే పట్టాలు చేయించుకున్నారు. జీడికల్ భూములు, కొండాపూరం భూములు, ఇలా చెప్పుకుంటూ పోతే ఊరికో చరిత్ర ఉంది. ఆమె ఏనాడూ ఈ భూముల గురించి మాట్లాడడం లేదు. అటవీ శాఖ మంత్రిగా అసలు ఒక్క మొక్కయినా నాటి పెంచారా అన్న అనుమానం కలుగుతుంది. ఎపిలో పవన్ కళ్యాణ్ సామాజిక వనాల పెంపునకు పాల్పడుతుంటే ఇక్కడ కనీసం వరమహోత్సవాలు లేవు. ఉన్నా మొక్కుబడిగా సాగుతున్నాయి. ఇవన్నీ వదిలేసి కూతురుతో సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయించి, తనకేమీ సంబంధం లేదన్నట్లుగా మాట్లాడడం వారికే చెల్లింది. నిజానికి ఆమె దేవాలయాలను పట్టించుకుని, అడవులను పట్టించుకుని ఉంటే జనం ఆమె అంటే అభిమానం చూపేవారు. కానీ కూతరు రాజకీయం ముఖ్యం. రాజకీయాలు తప్ప ప్రజల సేవ ముఖ్యం కాదు. ఇక చిన్నరెడ్డి కూడా అంతే. ప్రణాళికి సంఘం ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. ప్రజావాణిలో వచ్చిన అనేక ముఖ్యమైన సమస్యలు ఏమిటో వాటిని ఎలా పిరష్కరించారో చెప్పలేరు. రాజగోపాల రెడ్డికి మంత్రి పదవి కావాలి. ఆయన జీవిత ధ్యేయం అదే. అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌లో డ్రామాలు నడుస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ దశదిశా లేకుండా వ్యవహరించింది. కెసిఆర్‌ను నమ్మిన ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు. అందుకే అధికారం లోకి రావడానికి తొమ్మిదిన్నరేళ్లు పట్టింది. ఇది కూడా కాంగ్రెస్ పార్టీని చూసి ఓటేయలేదు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావుల అవినీతి కార్యక్రమాలతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. ఈ విషయం కాంగ్రెస్‌కు అర్థం కావడం లేదు. నిజానికి కాంగ్రెస్‌లో బలమైన నేతగా ఎదిగిన అవకాశం ఉమ్మడి ఎపిలో ఒక్క రాజశేఖర్ రెడ్డికే సొంతం. ముఖ్యమంత్రిగా దాదాపు మూడేళ్లు పూర్తిచేసుకోబోతున్న రేవంత్‌రెడ్డి బలమైన నాయకుడిగా ఎదగలేక పోయారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆ పార్టీ సంస్కృతిలో భాగమని ఊరుకోక తప్పదు. ఎందుకంటే కొండాసురేఖ,చిన్నారెడ్డిలపై కఠిన చర్యలు తీసుకునే సాహసం కాంగ్రెస్ నేతలు చేయరు. నిజంగానే వీరిద్దరిని పీకి అవతల పడేస్తే కాంగ్రెస్‌లో చురుకు పుడుతుంది. కాంగ్రెస్ బలం పెరుగుతుంది. జీవన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య పార్టీని వీడితే ఏమయ్యింది. వీరు పోయినా ఏమీ కాదు. రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ కొంత మంది కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. అంతర్గత కుమ్ములాటలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఏవగింపు ఏర్పడింది. బిఆర్‌స్‌ను మించి పాలన సాగిస్తారని అనుకుంటే మంత్రులంతా పర్సంటేజీల ఖాతాలు తెరిచారు. గ్రామస్థాయిలో అవినీతి మరింత పెరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టడం భరిస్తూ పోతే వీరి జాబితా పెరగడమే తప్ప తగ్గదని గురించాలి. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కిక్కురుమనకుండా పనిచేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మాత్రం తలలు ఎగరేస్తున్నారు. ఈ ఇద్దరు నేతు ఏ పార్టీలోకైనా వెళ్లి రాగలరని ఇప్పటికే రుజువయ్యింది. బిఆర్ఎస్ పాలనను నిలదీస్తూ...ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దీటుగా ఎదుర్కొనే సత్తా రేవంత్‌రెడ్డికి మాత్రమే ఉందన్న నమ్మకంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తొలగించడం రేవంత్‌రెడ్డికి కలిసొచ్చింది. కేసీఆర్ పోకడల పట్ల విముఖంగా ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయ నాయకుడిగా రేవంత్‌రెడ్డిని ఎంచుకున్నారే తప్ప కాంగ్రెస్‌పైనో లేదా రాహుల్‌పైనో ప్రేమతో కాదు. కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం ఎవరన్న ప్రశ్న ఉదయించినప్పుడు, తాను ఉన్నానన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడంలో రేవంత్‌రెడ్డి విజయం సాధించడంతోనే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. అధికారం దక్కాక ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో మంత్రులదీ పెద్ద పాత్రే ఉంది. అయితే పాత కాంగ్రెస్ సంస్కృతిని మరవకపోవడంతో పార్టీలో క్రమశిక్షణ కట్టుతప్పింది. వీరివల్ల ఎన్నుకున్న ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఉపయోగం లేదన్న ప్రచారం బాగా వ్యాప్తి చెందుతున్న వేళ కొండా సురేఖ లాంటి వారి చర్యలు కాంగ్రెస్‌కు బలహీనతే తప్ప బలం కాదు. వీరిని వదిలించుకుంటే తప్ప మేలు జరగదు. కాంగ్రెస్ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.



# రంగంపేటలో వేడెక్కిన బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్....

**కొల్చారం, ఆగస్టు 29(అక్షర కలం)**

గత వారం రోజుల క్రితం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ పై కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి అరిగే రమేష్ కుమార్ ఆంజనేయులు గౌడ్ ను బ్రోకర్ అనే పదాన్ని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పు పట్టారు. గత ఐదు రోజుల క్రితం మండలంలోని పోతంశెట్టిపల్లి హనుమమ్మ గార్డెన్ లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా రాజకీయ పదవులు చేసిన రమేష్ కుమార్ ఒక జిల్లా అధ్యక్షుని బ్రోకర్ అనడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. అ సమావేశం జరిగిన గత మూడు రోజులకే రంగంపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి



అరిగే రమేష్ కుమార్ ఫామ్ హౌస్ లో గత మూడు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి హరికి రమేష్ కుమార్ పై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు నిజాలు నిరూపిస్తే 29 శనివారం నాడు రంగంపేటలో రచ్చబండకు సిద్ధమ అని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాలు విసిరారు. శనివారం ఉదయం నుంచి రంగంపేటలో రాజకీయం



వేడెక్కింది... ఇది గమనించిన కొల్చారం పోలీసులు ఉదయం 8 గంటల నుంచి రంగంపేటలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రచ్చబండలో అరిగే రమేష్ కుమార్ మాట్లాడుతూ కొమ్ముల రవీందర్ గౌడ్ నువ్వు ఎప్పుడు రాజకీయం చేశావ , నీకు రాజకీయంలో ఎంత అనుభవం ఉంది, గౌడ కులస్తులను ముంచి గద్దకెక్కిన నువ్వు నాపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గుందా... కొమ్ముల రవీందర్ గౌడ్ అంటూ రమేష్ కుమార్ రవీందర్ గౌడ్ కు సవాల్ విసిరారు. ఒకప్పుడు నీ బతుకు ఎంత, నీ గుండె మీద చేయి వేసుకొని చెప్పు, కళ్ళు డిపోలో పనిచేసిన నువ్వు ఐదు వేల రూపాయలు బాకీ ఉంటే నా దగ్గర వచ్చి తీసుకున్నది మరిచిపోయావా రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు స్వర్గీయ ధర్మ గౌడ్ ముందు నీకు ఐదు వేల రూపాయలు ఇచ్చిన మర్చిపోయావా రవీందర్ గౌడ్ అంటూ విలేకరుల సమావేశంలో రవీందర్ గౌడ్ సవాల్ విసిరారు. మాజీ సర్పంచ్ బండి సుజాత భర్త బండి రమేష్ ఐదు సంవత్సరాలు సర్పంచ్ చేసిన నువ్వు, ఒకప్పుడు హోటల్ పెట్టుకొని బతికిన నువ్వు, ఇప్పుడు నీ ఆస్తులు ఎంత, నిరూపిత్తామా నేను సిద్ధం మీరు సిద్ధమా అంటూ, రవీందర్ గౌడ్ కు, మాజీ సర్పంచ్ భర్త బండి రమేష్ కు మాజీ జెడ్పిటిసి అరిగే రమేష్ కుమార్ సవాల్ విసిరారు. అవసరమైతే విలేకరుల ముందుకు నేను వస్తా, మీరు వస్తారా, నేను సిద్ధం మీరు సిద్ధమా అంటూ రమేష్ కుమార్ అన్నారు. రెండు పార్టీల మధ్య ఎటువంటిఅవాంఛనీయుల సంఘటనలు జరగకుండా కొల్చారం ఎస్ఐ మహ్మద్ మొహీనుద్దీన్ బందోబస్తు నిర్వహించారు.

**– పంచాయతీ కార్మికుడు చనిపోతే పట్టించుకోని బండి రమేష్....**

గతంలో సర్పంచిగా బండి సుజాత రమేష్ ఉన్నప్పుడు పారిశుద్ధ కార్మికుడు అంబేద్కర్ విగ్రహం వద్ద మురికి మోరీలో పడి చనిపోతే పట్టించుకోని, అప్పుడు సర్పంచ్ గా ఉన్న బండి సుజాత బండి రమేష్ నువ్వు నా గురించి మాట్లాడుతావా రమేష్ అంటూ బండి రమేష్ సవాల్ విసిరారు. నేను దగ్గర ఉండి పోస్టుమార్టం చేయించి పదివేల రూపాయలు ఖర్చు పెట్టినాను అవసరమైతే ఇప్పుడు ఉపసర్పంచి ఉన్న చిట్కుల సురేష్ కూడా నాతో ఉన్నారు. ఒక పరిశుద్ధ కార్మికుడు చనిపోతే పట్టించుకోని నువ్వు నాపై ఆరోపణలు చేయడం నీకేమైనా సిగ్గుందా బండి రమేష్ అంటూ రమేష్ కుమార్ విలేకరుల సమావేశంలో బండి రమేష్ కు సవాల్ విసిరారు. రెండు పార్టీల మధ్య ఎటువంటి సంఘటనలు జరుగుతాయి అని రంగంపేట గ్రామ ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. పోలీసులు జోక్యంతో రెండు పార్టీల మధ్య ఎటువంటి సంఘటనలు జరగలేదు.

# 'గర్భస్థ శిశువు మరణం'పై ముమ్మర విచారణ

**కలెక్టర్‌కు అదనపు కలెక్టర్ ప్రేమ్‌కరణ్ రెడ్డి నివేదిక**

**సిబ్బంది కొరత, భద్రతపై ఆసుపత్రి హెచ్ఓడీలతో అత్యవసర సమీక్ష**

**మంత్రుల దృష్టికి ఖాళీల భర్తీ ఫైళ్లు**

**ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం**

**బాధ్యులపై విచారణ పూర్తి, నర్సింగ్ సూపరింటెండెంట్ నివేదిక అందజేత**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్)లో శనివారం ఆసుపత్రి వివిధ విభాగాల అధిపతులు (హెచ్ఓడీలు), డిప్యూటీ సూపరింటెండెంట్‌తో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఆసుపత్రిలో జరిగిన గర్భస్థ శిశు మరణం ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై విచారణ చేపట్టామని తెలిపారు. బాధిత కుటుంబ



సభ్యుల ఆరోపణలు, వైద్యసిబ్బంది వివరణలు, సంబంధిత నివేదికలను పరిశీలించి పూర్తి వివరాలతో శనివారం నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు చెప్పారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల అధిపతులతో నిర్వహించిన సమీక్షలో ఆయా విభాగాల్లో నెలకొన్న సమస్యలు, సిబ్బంది కొరత తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా వైద్యుల కొరతపై హెచ్ఓడీలు దృష్టికి తీసుకురాగా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌తో చర్చించి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జీజీహెచ్‌లో ఖాళీగా ఉన్న కొన్ని పోస్టులు, సిబ్బంది నియామకాలకు సంబంధించిన అంశాలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన ఫైళ్లకు ఆమోదం లభించేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే ఆసుపత్రి భద్రతను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారని, ఈ విషయాన్ని కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. గైనకాలజీ విభాగంలో జరిగిన ఘటనకు సంబంధించి నర్సింగ్ సూపరింటెండెంట్ నీలాబాయి నివేదిక అందజేశారని, ఆ నివేదికను కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా, ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ప్రేమ్‌కరణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సూపర్డెంట్ నగేష్, ఆల్ డిపార్ట్మెంట్ హెచ్వోడీలు పాల్గొన్నారు.

# కోడిపందాలను చట్టబద్ధం చేయలేం

**జంతు సంరక్షణలో పక్షులు కూడా భాగమే**

**కోడి పందాలను సాంస్కృతిక వారసత్వంగా గుర్తించలేం**

**సినిమాలు, ఆచారాలు చూపి..పందాలను నడపడం సాధ్యం కాదు**

**మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ స్పష్టీకరణ**

చెన్నై,

_ మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ పందేలు నిర్వహించడం చట్టపరిధిలో పూర్తిగా నిషేధమని మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ స్పష్టం చేసింది. గతంలో అనుమతులిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చట్టపరంగా చెల్లవని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ వ్యాఖ్యానించారు. కోడిపందేల నిర్వహణ పౌరుల ప్రాథమిక హక్కు కాదని తేల్చిచెప్పారు. జంతు హింస నిరోధక చట్టం-1960 ప్రకారం కోడిపందేలు తీవ్ర నేరమని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ అభిప్రాయపడ్డారు. 'రిట్ ఆఫ్ మాండమస్' కింద అనుమతులు జారీ చేయలేమని తేల్చిచెప్పారు. కోడిపందేలకు 'సంస్కృతి' హోదా ఇవ్వలేమని పేర్కొన్నారు. సినిమాలు, ఆచారాల్లో ప్రసిద్ధి చెందినంత మాత్రాన ఈ పందేలను సాంస్కృతిక క్రీడగా గుర్తించలేమని తెలిపారు. జల్లికట్టు తరహాలో ప్రత్యేక చట్టసవరణ లేనంతవరకు మినహాయింపులు ఇవ్వలేమని స్పష్టం చేశారు. కత్తులు కట్టకపోయినా పందేలు నేరమేనని చెప్పుకొచ్చారు. కత్తులు లేవనే సాకుతో ఈ పందేలకు అనుమతి కోరిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపారు. జంతు సంక్షేమ చట్టంలో 'పక్షులు' కూడా భాగమేనని స్పష్టం చేశారు. జల్లికట్టు లాగా ప్రత్యేక చట్టసవరణ తీసుకువస్తేనే మినహాయింపు దక్కుతుందని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ స్పష్టం చేశారు. గతంలో కోడిపందేలకు అనుమతిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చట్టవిరుద్ధమని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ వ్యాఖ్యానించారు. గత తీర్పులను భవిష్యత్తు కేసుల్లో నిదర్శనంగా పరిగణించరాదని తెలిపారు. ఆయా షరతులతో కోడిపందేలకు అనుమతి ఇచ్చిన పాత ఉత్తర్వులపై రివ్యూ పిటిషన్‌లో కీలక తీర్పు వెల్లడించారు. కత్తులు కట్టకుండా నిర్వహించినా కోడిపందేలకు చట్టబద్ధత లేదని స్పష్టం చేశారు. పక్షులకు గాయాలు కాకుండా చూడాలనే షరతులతో ఇచ్చిన పాత అనుమతులు కూడా చట్టానికి విరుద్ధమేనని తెలిపారు. జంతు హింస నిరోధక చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి ఈ పందేలకు అనుమతి ఇవ్వలేమని అన్నారు. కోడిపందేలకు అనుమతి ఇచ్చిన గత డివిజన్ బెంచ్ ఉత్తర్వులు 'పూర్తిగా అనవసరం' అని వ్యాఖ్యానించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# కొత్త గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా డ్రీమ్11

డ్రీమ్11 కొత్త దారిలోకి అడుగుపెట్టింది. రియల్ మనీ గేమింగ్, నగదు బహుమతులతో కూడిన ఫాంటసీ స్పోర్ట్స్ కాంటెస్టులను ఆపేసిన ఏడాది తర్వాత, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను కలిపే ప్లాట్‌ఫామ్‌గా మారిందని పీటీఐ వెల్లడించింది. ఇకపై డ్రీమ్11లో ప్రైజ్ మనీ ఉండదు. స్పోర్ట్స్ కంటెంట్, లైవ్ స్ట్రీమింగ్, స్కోర్లు, స్టాట్స్, కమ్యూనిటీ ఫీచర్లు, స్పోర్ట్స్ అనుభవాలు, సోషల్ కాంటెస్టులపై సంస్థ దృష్టి పెట్టనుంది. గురువారం డ్రీమ్11 ఈ మార్పును ప్రకటించింది. ఇంతకాలం ఫాంటసీ స్పోర్ట్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టిన ప్లాట్‌ఫామ్, ఇప్పుడు గ్లోబల్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా మారింది. కొత్త ప్లాట్‌ఫామ్‌లో ఏఐకి ప్రధాన పాత్ర ఉండనుంది. యూజర్లు ఇష్టపడే స్పోర్ట్స్, లీగ్‌లు, టీమ్‌లు, ప్లేయర్ల ఆధారంగా వారికి నచ్చే కంటెంట్, అనుభవాలను వ్యక్తిగతంగా అందించనుంది. ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను ఒక కమ్యూనిటీగా కలపడం ద్వారా 'మేక్ స్పోర్ట్స్ బెటర్' అనే తమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని డ్రీమ్11 చెబుతోంది. కొత్త డ్రీమ్11లో ఒక్క క్రికెట్‌కే పరిమితం కాకుండా పలు రకాల స్పోర్ట్స్ అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను దృష్టిలో పెట్టుకుని ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు. యూజర్లు లైవ్ మ్యాచ్‌లు చూడొచ్చు. గత వారాంతంలో జరిగిన రేస్‌ను ఫాలో అవ్వొచ్చు. స్టాటిస్టిక్స్, కామెంటరీ చూడొచ్చు. స్పోర్ట్స్‌కు సంబంధించిన ప్రత్యేక అనుభవాలను బుక్ చేసుకోవచ్చు. స్నేహితులు, ఇతర స్పోర్ట్స్ అభిమానులతో కలిసి సోషల్ కాంటెస్టుల్లో పాల్గొనొచ్చు.డ్రీమ్11 సీఈఓ వైభవ్ కోకల్ మాట్లాడుతూ, తమ 30 కోట్ల మంది యూజర్లతో పనిచేసిన అనుభవం ద్వారా స్పోర్ట్స్ అభిమానులు కేవలం ఆటను మాత్రమే కోరుకోవడం లేదని చెప్పారు. వాళ్లు ఒక కమ్యూనిటీలో భాగంగా ఉండాలని కూడా కోరుకుంటున్నారని తెలిపారు. "దేశంలోని అత్యుత్తమ టెక్ టాలెంట్ మద్దతుతో, ఇండియాలో తయారై ప్రపంచం కోసం రూపొందించిన ఏఐ-ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని ఆయన చెప్పారు. గత ఏడాది ఆగస్టులో పార్లమెంట్ 'ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025'ను ఆమోదించిన తర్వాత డ్రీమ్11 తన రియల్ మనీ గేమింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో డబ్బులు చెల్లించి ఆడే కాంటెస్టులన్నింటినీ ఆపేసింది. కొత్త చట్టానికి అనుగుణంగా ఉచితంగా ఆడే సోషల్ గేమింగ్ మోడల్‌కు మారింది. తన కొత్త ప్రయాణాన్ని కొనసాగించనుంది.

# రవీంద్ర జడేజా సరికొత్త చరిత్ర..

శ్రీలంకతో గాలే అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జడేజా, టెస్టుల్లో 350 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. ప్రస్తుతం ఐసీసీ పురుషుల టెస్ట్ ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న జడేజా, మూడో రోజు ఆటలో లంక బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టి ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మూడో రోజు సోమవారం ఉదయం సెషన్‌లో శ్రీలంక టెస్ట్ కెప్టెన్ ధనంజయ డి సిల్వాను ఔట్ చేయడం ద్వారా జడేజా తన వికెట్ల ఖాతాను తెరిచాడు. అనంతరం మూడో సెషన్‌లో కేశర నువాంత వికెట్‌ను పడగొట్టి తన టెస్ట్ కెరీర్‌లో 350 వికెట్ల మైలురాయిని లాంఛనంగా అధిగమించాడు. 2012లో టీమిండియా తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా, గాలేలో తన 90వ టెస్ట్ మ్యాచ్ ఆడుతూ ఈ ఘనత సాధించడం విశేషం. టెస్ట్ క్రికెట్ చరిత్రలో భారత్ తరఫున 350 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టిన ఐదో బౌలర్‌గా జడేజా రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే 619 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు (1990–2008 మధ్య 132 టెస్టులు). కుంబ్లే తర్వాతి స్థానాల్లో రవిచంద్రన్ అశ్విన్ (537 వికెట్లు), కపిల్ దేవ్ (434 వికెట్లు), హర్భజన్ సింగ్ (417 వికెట్లు) ఉన్నారు. ఇప్పుడు వారి సరసన జడేజా సగర్వంగా నిలిచాడు. కేవలం బౌలింగ్‌లోనే కాకుండా, ఆల్ రౌండర్‌గానూ జడేజా ప్రపంచ స్థాయి రికార్డును నెలకొల్పాడు. టెస్టుల్లో 4,000 కంటే ఎక్కువ పరుగులు చేసి, 350కి పైగా వికెట్లు తీసిన ప్రపంచంలోనే నాలుగో క్రికెటర్‌గా, భారత్ తరఫున దిగ్గజం కపిల్ దేవ్ తర్వాత రెండో ఆటగాడిగా నిలిచాడు. ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన దిగ్గజాల జాబితాలో.. కపిల్ దేవ్ ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. అతడు 131 టెస్టుల్లో 5,248 పరుగులు, 434 వికెట్లు సాధించాడు. ఇయాన్ బోథమ్ (ఇంగ్లాండ్).. 102 టెస్టుల్లో 5,200 పరుగులు, 383 వికెట్లు.. డేనియల్ వెట్టోరి (న్యూజిలాండ్).. 113 టెస్టుల్లో 4,531 పరుగులు, 362 వికెట్లు.. రవీంద్ర జడేజా (భారత్).. 90 టెస్టుల్లో 4,108 పరుగులు.. 350ం వికెట్లు జూన్ 2026లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుకు ఎంపిక కాని జడేజా, లంకతో సిరీస్‌లో తిరిగి జట్టులోకి వచ్చి సత్తా చాటాడు. ఇప్పటివరకు 134 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో 4,108 పరుగులు పూర్తి చేసిన జడేజా, ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగి 13 పరుగులు చేశాడు. తాజా ప్రదర్శనతో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడిగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు.



# ఐసీసీపై మండిపడ్డ స్టీవ్ వా

వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. ఐసీసీ తీసుకున్న ఈ ఫార్మాట్ మార్పు నిర్ణయంపై ఇప్పటికే అసోసియేట్ దేశాలైన స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆగస్టులో ఈ రెండు బోర్డులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఐసీసీ నిర్ణయం అసోసియేట్ దేశాల క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని, ఇటీవల కాలంలో ఆటను విస్తరించడానికి సాధించిన పురోగతిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. "టోర్నమెంట్ ప్రారంభానికి 18 నెలల కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, పురుషుల 50 ఓవర్ల ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రక్రియ, టోర్నమెంట్ ఫార్మాట్‌లో ఐసీసీ భారీ మార్పులు చేయడం తీవ్ర నిరాశ కలిగించింది. క్రికెట్ తన పరిధిని విస్తరించుకోవాలని, కొత్త ప్రేక్షకులను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో.. ఎదుగుతున్న చిన్న దేశాలకు అవకాశాలు తగ్గించడం అంతర్జాతీయ క్రీడా ప్రపంచానికి చాలా తప్పుడు సంకేతాన్ని పంపుతుంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA



# దృశ్యం-4 కూడా తెరకెక్కడం ఖాయం

## స్పష్టత ఇచ్చిన నిర్మాత ఆంటోనీ

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు

**సరికొత్త నిర్వచనం ఇచ్చిన 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించగా, తాజాగా ఈ ఫ్రాంచైజీలో నాలుగో భాగంగా 'దృశ్యం 4' తెరకెక్కనున్నట్లు చిత్ర ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ అధికారికంగా ప్రకటించారు. మలయాళ దిగ్గజ నటుడు మోహన్‌లాల్ మరోసారి తన అత్యంత శక్తివంతమైన, ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసిన 'జార్జ్‌కుట్టి' పాత్రలో కనిపించనున్నారు.**

ఇటీవల విడుదలైన 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను సరికొత్త ఉత్కంఠలోకి నెట్టింది. ఈ నేపథ్యంలో కేరళలో జరిగిన ఓ ప్రతిష్టాత్మక అవార్డు వేడుకలో పాల్గొన్న నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ మాట్లాడుతూ.. 'దృశ్యం 4' చిత్రాన్ని కచ్చితంగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సిరీస్‌ను అద్భుతమైన మలుపులతో నడిపించిన మాస్టర్ మైండ్ డైరెక్టర్ జీతూ జోసెఫ్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించనుండటంతో అంచనాలు అంబరాన్ని అంటుతున్నాయి. మొదటి భాగం నుంచి ప్రతి సీక్వెల్‌లోనూ తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం జార్జ్‌కుట్టి పోలీసులను, చట్టాన్ని ఏ విధంగా బురిడీ కొట్టించాడనే కథాంశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచాయి. ఇప్పుడు నాలుగో భాగం ప్రకటన రావడంతో.. జార్జ్‌కుట్టి ఈసారి ఏ స్థాయి సవాళ్లను ఎదుర్కోబోతున్నాడు, ఎలాంటి మైండ్-బ్లోయింగ్ ట్విస్టులతో కథను నడిపించనున్నాడనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు మరియు షూటింగ్ షెడ్యూల్ అధికారికంగా వెల్లడి కానున్నాయి.

# సినిమా విజయం చిత్ర పరిశ్రమలో అందరిది

ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది 'ఇరుముడి'. రవితేజ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ హిట్ సినిమాపై రివ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పెట్టిన క్యాప్షన్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా విజయం సాధిస్తే పరిశ్రమలో అందరికీ పండగే అని చెప్పిన చిరు.. 'ఈ పరిశ్రమ అందరిది.. ఏ కొందరిదో కాదు. మనం బతకాలి.. ఇతరులనూ బతికించాలి' అని పేర్కొన్నారు. ఇక 'ఇరుముడి' చిత్రబృందానికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన సోదరుడు రవితేజకు అభినందనలు. సినిమాను మొదటి నుంచి చివరి వరకు పూర్తిగా ఆస్వాదించా. రవితేజ అద్భుతంగా నటించాడు. ఈ సినిమా బాధ్యతను దర్శకుడు శివ నిర్వాణ తన భుజాలపై వేసుకుని గొప్పగా తీర్చిదిద్దారు. సున్నితమైన భావోద్వేగాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది. బాలనటి నక్షత్రకు గొప్ప భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నా. 'ఇరుముడి'లో భాగమైన నటీనటులకు, టెక్నీషియన్స్‌కు, నిర్మాతలకు ప్రత్యేక అభినందనలు' అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.





# బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్

## ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిష్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్ చేస్తున్నారు. డ్రెస్‌తో పాటు.. ఈ యాడ్‌లో పెంపుడు కుక్కకు రాఖీ కడుతూ కృతి కనిపించడంతో విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. ఈ యాడ్‌పై ఇప్పటి వరకూ యాజమాన్యం, కృతి సనన్ స్పందించలేదు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




**చిట్యాల , ఆగస్టు 29 ( అక్షర కలం )**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి హాకీ దిగ్గజం, భారత క్రీడా రంగానికి విశేష సేవలందించిన మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మేజర్ ధ్యాన్ చంద్ భారతదేశానికి క్రీడా రంగంలో విశిష్ట గుర్తింపు తీసుకువచ్చారని, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోబర్ గ్యాస్ గుంతలో పడి రెండేళ్ల బాలుడు మృతి

**చిట్యాల, ఆగస్టు 29 (అక్షర కలం)**



నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గోబర్ గ్యాస్ కోసం ఏర్పాటు చేసిన గుంతలో ప్రమాదవశాత్తు పడి రెండేళ్ల బాలుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన అజయ్ పండిట్ తన కుటుంబంతో కలిసి రెండు రోజుల క్రితం రాఖీ పండుగ సందర్భంగా ఏపూర్ గ్రామంలోని డీఈసీ కంపెనీలో పనిచేస్తున్న తన మామయ్య ఇంటికి వచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో అజయ్ పండిట్ కుమారుడు ఆర్యన్ కుమార్ (2) క్వార్టర్స్ పక్కన ఆడుకునేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం వరకు బాలుడు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. కంపెనీలోని సీసీ కెమెరాలను పరిశీలించగా బాలుడు గోబర్ గ్యాస్ కోసం ఏర్పాటు చేసిన గుంతలో ప్రమాదవశాత్తు పడిపోయినట్లు గుర్తించారు. గుంతలో బాలుడు ఊపిరాడక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి అజయ్ పండిట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. వెంకట్ రెడ్డి తెలిపారు.

# పసికందు మృతి పై హెచ్ఆర్సికి ఫిర్యాదు

**--బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అడ్వకేట్ నవీన్ కుమార్ మల్లేపల్లి డిమాండ్**

**అక్షరకలం నల్గొండ**



నల్గొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే నవజాత శిశువు మృతి చెందాడని ఆరోపిస్తూ నల్గొండ జిల్లాకు చెందిన అడ్వాకేట్ నవీన్ కుమార్ మల్లేపల్లి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ ఆర్ సి)కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అతను ఫిర్యాదుల పేర్కొన్న ప్రకారం కంబంపాటి కవిత అనే మహిళ ప్రసవం కోసం నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. వైద్యులు ఆమెకు ప్రసవం చేయగా, రెండవ కాన్పులో పండంటి మగబిడ్డ జన్మించాడు. అయితే, కాన్పు జరిగిన కొద్దిసేపటికే శిశువు మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ?వైద్యుల అలసత్వం, సమయానికి సరైన వైద్యం అందించకపోవడం వల్లే శిశువు ప్రాణాలు కోల్పోయాడని మృతుడి బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోర ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేసినట్లు అడ్వకేట్ నవీన్ కుమార్ మల్లేపల్లి తెలిపారు.

# ఉపాధి కూలీలకు 125 రోజుల పనిదినాలు కల్పించాలి... -- సర్పంచ్ కలకోట్ల మల్లేష్

**తుంగతుర్తి ఆగస్టు 29 (అక్షర కలం)**

వి.బి.జి. రాంజీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు 125 రోజుల పనిదినాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్ అధికారులను కోరారు.మండల కేంద్రంలోని సంగెం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం వి.బి.జి. రాంజీ పథకంపై తొలి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించేందుకు అవసరమైన పనులను అధికారులు ముందుగానే గుర్తించాలని సూచించారు. ఈ ఏడాది నుంచి ఉపాధి కూలీలు ప్రభుత్వం కల్పిస్తున్న




125 రోజుల పనిదినాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , ఈసీ బిక్షం, టెక్నికల్ అసిస్టెంట్ దుర్గయ్య, ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**అక్షరకలం దేవరకొండ,**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ 121వ జయంతి (జాతీయ క్రీడా దినోత్సవం) వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి పట్టణంలో భారీ స్పోర్ట్స్ ర్యాలీ చేపటారు. సీఐ వెంకటరెడ్డి, ఎన్‌వీటీ సభ్యులతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ధ్యాన్‌చంద్ విగ్రహానికి ఎస్ఐ రాజు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, ఎన్‌వీటీ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధ్యాన్‌చంద్ బంతిపై చూపిన అద్భుత నియంత్రణ వల్లే ఆయనను 'ది విజార్డ్'గా పిలిచేవారని గుర్తుచేశారు. ఆయన సారథ్యంలో భారత్ 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు సాధించిందని, ప్రభుత్వం 1956లో



ఆయనను 'పద్మభూషణ్'తో గౌరవించిందని తెలిపారు.యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, రోజువారీ జీవితంలో క్రీడలను భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. దేవరకొండలో త్వరితగతిన ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్ రెడ్డి, ఉమామహేష్, వైఎస్ కరుణాకర్, తాళ్ల సురేష్, ఐడీ ప్రసన్నకుమార్, జమీర్, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, రాజ్ కుమార్ రెడ్డి, జి.రామకృష్ణ, సన్నీ, సాయి, పిఈటీలు రజిత, విజయలక్ష్మి, రవి, కేతవత్ రవి, వివిధ పాఠశాలల యజమాన్యాలు, ఉపాధ్యాయులు, ఎన్సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది.

# నల్గొండ జిల్లాలో 1400 మంది క్షయ వ్యాధి బాధితులు

**--పౌష్టికాహారం అందించడం అభినందనీయం**

**--జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్**

**అక్షరకలం నల్గొండ**





క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించడం ఎంతో మంచి కార్యక్రమమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిచ్ ఎన్ఎస్ఐఎల్ కంపెనీ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సుమారు 750 మంది క్షయ వ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం సుమారు 1,400 మంది క్షయ వ్యాధి బాధితులు ఉన్నారని తెలిపారు. వారిలో 750 మందికి న్యూట్రిషన్ కిట్లు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్షయ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవడంలో మందులతో పాటు పౌష్టికాహారం కూడా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కంపెనీ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల కింద జిల్లాలోని అడవిదేవులపల్లి, గుడిపల్లి, తిరుమలగిరి (సాగర్), పెద్దవూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సుమారు రూ.17 లక్షల వ్యయంతో ఫర్నిచర్ అందజేయడం కూడా శుభపరిణామమని జిల్లా కలెక్టర్ అన్నారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా జిల్లాలో మరిన్ని ఆరోగ్య, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా దేవరకొండ, నాగార్జునసాగర్ వంటి వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య రంగానికి మరింత సహాయం అందించేలా సంస్థలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోరారు. క్షయ వ్యాధి బాధితుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు కూడా సహకరించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. రిచ్ ఎన్ఎస్ఐఎల్ కంపెనీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, జిల్లా వైద్యాధికారి రాహుల్, రిచ్ కంపెనీ చైర్మన్ రాధాకృష్ణ, సీఈవో లక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నగేష్, సూపర్వైజర్ అనిల్, సైదులు సిబ్బంది, క్షయ బాధితుల అటెండర్స్ పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**అక్షరకలం దేవరకొండ**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతచెట్టు తండా గ్రామపంచాయతీ సరిహద్దుల్లో ఒక గుర్తుతెలియని మృతదేహం లభ్యం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి సమీపంలోని బీఆర్ఎస్ నాయకుడు లింగారెడ్డికి చెందిన క్రషర్ మిల్లు పరిసర ప్రాంతంలో మృతదేహం పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిసరాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. కాగా, లభ్యమైన మృతదేహం తీవ్రంగా మాడిపోయిన స్థితిలో ఉంది. ఎవరైనా హత్య చేసి ఇక్కడికి తీసుకొచ్చి తగలబెట్టారా? లేక తీవ్రమైన ఎండ దెబ్బ కారణంగా శరీరం మాడిపోయిందా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలంలో లభ్యమైన ఆధారాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతుడి వివరాలు తెలుసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన: ఇన్స్పెక్టర్ భానుప్రకాష్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి -- ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి అని ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ విద్యార్థులకు సూచించారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై పడే తీవ్ర ప్రభావాలు, భవిష్యత్ జీవితంపై కలిగే దుష్పరిణామాలపై పలు పాఠశాలల విద్యార్థులకు,సిబ్బందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో పాండురంగపురం, బల్లెపాలి గ్రామంలోని పలు పాఠశాలలో ఖానాపురం హవెలి పోలీసుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..విద్యార్థులకు సురక్షితమైన, మాదక ద్రవ్యాల రహిత వాతావరణాన్ని కల్పించడంతో పాటు, మాదక ద్రవ్యాలపై స్థానిక సమాజంలో అప్రమత్తతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు అలవాటు



పడటం వల్ల ఎదురయ్యే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక సమస్యలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో పాఠశాల పరిసర ప్రాంతాలలో, ప్రాంగణానికి సమీపంలోని దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల ఆనవాళ్లను గుర్తించేలా తనిఖీలు చేపట్టారు.

# అనాథ బాలిక విద్యా బాధ్యతను భుజాన వేసుకున్న మాజీ విప్ నల్లాల ఓదెలు

**చదువుకు అండగా.. భవిష్యత్తుకు భరోసాగా**

**మందమర్రి, ఆగస్టు 29 అక్షర కలం:**



తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన చిన్నారి విజ్జియారి అక్షిత కు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అక్షిత తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందడంతో ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న నల్లాల ఓదెలు చలించిపోయారు. చిన్నారి చదువు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగకూడదనే సంకల్పంతో స్వయంగా ముందుకు వచ్చారు. చిన్నారి పదవ తరగతి వరకు పూర్తి విద్యా బాధ్యత తనదేనని హామీ ఇచ్చిన ఆయన, ఇందులో భాగంగా శనివారం పాఠశాలకు వెళ్లి ఫీజులో కొంత మొత్తాన్ని స్వయంగా చెల్లించారు. చిన్నారికి పుస్తకాలు, యూనిఫాం తదితర అవసరాలకు సైతం తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ, అక్షిత లాంటి పిల్లలకు చదువే ఆయుధమని తెలిపారు. తల్లిదండ్రులు లేరనే లోటు ఆ బిడ్డకు రాకూడదన్నారు. ఆమె భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఉన్నత స్థాయికి ఎదగాలి అనే ఉద్దేశ్యంతోనే ఈ చిన్న సహాయమన్నారు. ఓదెలు చేసిన ఈ సహాయాన్ని స్థానికులు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సేవలో, పేదలకు అండగా ఉంటున్న ఆయన తీరుకు ఇది నిదర్శనమని కొనియాడారు.

# చల్లూరు హైస్కూల్ స్థల ఆక్రమణపై డీఈఓ విచారణ

**వీణవంక, ఆగస్టు 29 ( అక్షర కలం ):**

చల్లూరు గ్రామంలోని శనివారం హైస్కూల్ స్థల ఆక్రమణపై డిఇఓ చైతన్య జైని ఎంక్వయిరీ చేపట్టారు. ప్రభుత్వ హైస్కూల్ స్థలాన్ని కొంతమంది షాప్ యజమానులు ఆక్రమించి ఎచ్చెదగ వ్యాపారన్ని కొనసాగిస్తున్నారని, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ముదిగంటి రఘునాథరెడ్డి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, ఆక్రమణకు గురైన



స్థల ఎంక్వయిరీ, శనివారం డీఈవో చైతన్య జైని పాఠశాల ఆవరణలో షాప్ యజమానులతో విచారణ చేపట్టారు.విచారణలో భాగంగా షాప్ సంబంధించిన పత్రాలను, పర్మిషన్ పత్రాలను, డిపాజిట్ పత్రాలను పరిశీలించారు.ఈ ఎంక్వయిరీలో మండల విద్యాధికారిణి శోభారాణి, హెడ్మాస్టర్ సంపత్ కుమారచారి, షాపుల యజమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రాష్ట్రంలోని వివాద రహిత భూములన్నింటికీ శాశ్వత పరిష్కారం..

### గుడిసె గల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి గుడిసె లేని తెలంగాణగా మారుస్తాం..

### కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

### రాష్ట్ర మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి..

**నూతనకల్, ఆగస్టు 29 (అక్షర కలం)**

రానున్న సంవత్సర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా గల వివాదరహిత భూములన్నిటీని (ప్రతి అంగుళాన్ని) సర్వే చేసి భూ ఆసాములకు పట్టాలు చేసి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని మర్రి సత్యనారాయణ రెడ్డి మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సీలింగ్ భూముల రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన రైతులకు దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న 15 గ్రామాలలోని 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.సాగు చేసుకుంటున్న భూములకు ఏళ్ళ తరబడిగా పట్టాలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని,తద్వారా వివాద రహిత భూములన్నింటికీ పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో తాతలనాటి నుండి వస్తున్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తున్నామన్నారు.భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రతి అంగుళం భూమిని అధికారులు సర్వే చేసి నిజమైన ఆసాములకు హక్కు పత్రాలు అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో మొదటి విడతన 70 గ్రామాలను ఎంపిక చేసుకొని సర్వే చేయించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో పలుచోట్ల రెవెన్యూ, దేవాదాయ,అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతుండడం తమ దృష్టికి వచ్చిందని,వీటిని అరికట్టేందుకు తాము కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రానున్న సంవత్సరకాలంలో ప్రతి అంగుళాన్ని సర్వే చేస్తామని, వివాదారహిత భూములన్నింటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామని పేర్కొన్నారు.పంచాయతీలేని భూములకు, భూములున్న ఆసాములు అందరికీ పట్టాలిస్తామన్నారు.గత ప్రభుత్వం 8 లక్షల 21 వేల కోట్ల అప్పును తమ ప్రభుత్వం పై మోపినప్పటికీ తల తాకట్టు పెట్టైనా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అపకూడదన్నదే తమ ఉద్దేశమని, సంక్షేమ కార్యక్రమాలు కుంటు పడకుండా తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని,ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు.గడచిన రెండున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో మహిళలకు 63 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు





ఇచ్చామని,రానున్న రెండున్నర ఏళ్లలో అంతే రుణాలు ఇస్తామని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు, సన్నబియ్యం,రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఘనత తమదేనని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జనం బ్రహ్మ రథం పడుతున్నారని,హైద్రాబాద్ లో కోట్ల రూపాయల విలువచేసే భూములలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించి ఇస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి మొదటి విడత,3500,రెండో విడత 2000 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని,మూడవ,నాలుగవ విడతలలోను ఇండ్లు ఇస్తామని,ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల రైతుల సమస్యలకు పరిష్కారం పట్టాలు ఇవ్వడమని అన్నారు. భూమికి హక్కు ఉంటే రైతుకు ధైర్యం ఉంటుందని, రైతులకు రైతు భరోసా, రైతుబంధు, రైతు భీమా ఇతర లబ్ధి చేకూరుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు దేశంలో,ఏ రాష్ట్రంలో లేని విధంగా 5 లక్షల రూపాయలు ఇచ్చిన దాఖలాలు లేవని, రాష్ట్రవ్యాప్తంగా 36వేల కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను నిర్మిస్తున్నామని, తుంగతుర్తి నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని,మరో 200 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు. ప్రజలకు సన్నబియ్యం,రైతు భరోసా,రైతుబంధు ఇస్తున్నామని,ఇందిరమ్మ ఇండ్లను ఎట్టి పరిస్థితులలో ఆపమని, గుడిసెగల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి గుడిశెలేని తెలంగాణ గా మారుస్తామని అన్నారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజాపాలన అని,గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కానీ రైతుల సమస్యలు పట్టాల పంపిణీతో ఇప్పుడు పరిష్కారం అయ్యాయని, తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ప్రజలు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ పొలాలను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కులు లేనందువల్ల ఎన్నో బాధలకు గురయ్యారని, అలాంటి 60 సంవత్సరాల సమస్య తీర్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవెన్యూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.పట్టాల పంపిణీతో రైతులు వారి భూములకు హక్కుదారులు అయ్యారని, గతంలో కేంద్రంలో ఉన్న తమ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత తమకే దక్కిందని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందని, భూమి అనేది రైతుకు ఆత్మ గౌరవం అని ,భూమి హక్కు లేకుంటే గుర్తింపు ఉండదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న రోడ్లను మంజూరు చేయాలని, తుంగతుర్తి నియోజకవర్గానికి అదనంగా ఇండ్లు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ దేశంలో సీలింగ్ చట్టం వచ్చిన తర్వాత అంతకుముందు ఉన్న వివిధ కారణాలవల్ల పట్టాలు రాని వారు రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా, రుణాలు, విత్తనాలు వంటివి రాక అనేక ఇబ్బందులు పడ్డారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వీటి పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా నూతనకల్,మద్ధిరాల మండలాలలోని 15 గ్రామాలలో గల 3000 ఎకరాలకు పైగా భూములన్ని సర్వే చేసి పరిశీలించి రైతుల పొలాల వద్దకు వెళ్లి వారికి నోటీసులు ఇచ్చిన పిదప ముసాయిదా అర్హుల జాబితాను ప్రకటించడం జరిగిందని,సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతున్నదని ,ఈ రెండు మండలాలలో 1060 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాల పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.వీటితోపాటు భూభారతి కింద రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామని, ఖాతాలు లేని వారికి కూడా కొత్తగా ఖాతాలు ఇస్తున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ,సిసి ఎల్ ఏ సెక్రటరీ లోకేష్ కుమార్,ల్యాండ్ సర్వేస్ సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ రెవిన్యూ ,ఆర్డీవో వేణుమాధవ్, తహసిల్దారులు శ్రీనివాసరావు,తాబితా, మండల స్పెషల్ ఆఫీసర్ ఎంఎ భారతి, ఎంపీడీవో సునీత, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి,మండల అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి,వివిధ మండలాల ప్రజాప్రతినిధులు,అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట

### -- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**అక్షరకలం దేవరకొండ**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో ప్రభుత్వ మోసాలను ఎండగట్టేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నియోజకవర్గంలో వారం రోజుల పాటు 'పోరుబాట' నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## క్రీడల ద్వారా స్నేహ భావం ఏర్పడుతుంది

**అక్షర కలం, ఆందోలు:**

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం మనియార్ పల్లిలో జాతీయ హాకీ ప్లేయర్ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతి కార్యాలయంలో గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో యువత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్రిక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా హజరై ఎం.ఎస్. ఫౌండేషన్ సహకారంతో మనియార్ పల్లి గ్రామ యువతకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖేలేగా భారత్ -- జీతేగా భారత్ లక్ష్యంతో రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి, యువతను క్రీడల వైపు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని, ప్రభుత్వం క్రీడా యూనివర్సిటీలను ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తుందన్నారు. ఆటలు శరీరానికి శక్తిని, దృఢత్వాన్ని ఇస్తాయని, నేటి డిజిటల్ యుగంలో మొబైల్‌లకు దూరంగా మైదానంలో ఆడే ఆటలు



మనల్ని ఆరోగ్యంగా, మనసును చురుగ్గా ఉంచి ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతాయన్నారు. టీమ్‌వర్క్, బాధ్యత, పట్టుదల వంటి గొప్ప గుణాలు ఆటల ద్వారానే అలవడతాయని అస్మా అన్నారు. క్రీడలు యువత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సొసైటీ డైరెక్టర్ భాగయ్య, మాజీ స్కూల్ చైర్మన్ సయ్యద్ గఫార్, దర్గా సదర్ షాబుద్దీన్, వార్డు సభ్యులు విట్టల్, స్వప్న, సాయికుమార్, సద్దాం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షఫీయుద్దీన్, గ్రామ యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం పెంచాలి

### రీ-సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### అవసరమైతే లైసెన్స్ సర్వేయర్ల రద్దు

### తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ల పనితీరులో మార్పు రావాలి

### అక్టోబర్ నాటికి రీ-సర్వే పూర్తి.. డిసెంబర్‌లో రెండో విడత

### మంత్రి పొంగులేటి

### పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

### ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్షలో మంత్రులు

### సిమెంట్ బస్తా రూ.230లకే.. లబ్ధిదారులకు

### ఊరట కల్పించేలా ప్రభుత్వ నిర్ణయం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత చేపట్టిన రీ సర్వేకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి అక్టోబర్ చివరి నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ లో రెండో విడత సర్వే చేపట్టేందుకు సంసిద్ధం కావాలని చెప్పారు. దశాబ్దాల తరబడి గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి పారదర్శకంగా అమలు చేస్తున్నదని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని కోరారు. భూములకు సంబంధించిన అంశాలన్నింటిని సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిష్కరించినందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని, తద్వారా రెవెన్యూ వ్యవస్థ పై నమ్మకం పెరిగేలా చూడాలన్నారు.శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే, గృహ నిర్మాణ శాఖల సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మొదటి విడత సర్వే చేపట్టిన70 గ్రామాలలో సర్వేను పారదర్శకంగా నిర్వహించి గ్రామ సరిహద్దులు నిర్ధారించడం పై దృష్టి సారించాలని, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు ప్రత్యక్షంగా వీటిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని చెప్పారు. ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని నిర్ణయించిన తేదీ కంటే ముందే సర్వే పూర్తిచేసేలా చూడాలని, భూముల సమస్యల పరిష్కారానికి ప్రజలు పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా చూడాలని కోరారు. అలాగే రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం పైన ఉందని, చట్టానికి లోబడి వాటిని కూడా పరిష్కరించేందుకు సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. సర్వే కోసం నియమించిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, విధులకు రాని వారిని అవసరమైతే తొలగించి వారి లైసెన్సు క్యాన్సల్ చేయాలని మంత్రి సూచించారు. మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 సమస్యలను పరిష్కరించడంలో భాగంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేలా సమస్యలను సరిచేసేలా పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. 15 రోజుల్లో ఎల్ 3 సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 2 వ విడత ఇలాంటి సమస్యలు రాకుండా ఇండ్ల మంజూరు సమయంలోనే ఇబ్బందులు రాకుండా శాసనసభ్యులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంజూరు ఉత్తర్వులను ఆధారం చేసుకుని ఎక్కడైనా ఇందిరమ్మ ఇంటికి ఒక బిల్లు వచ్చి ఉండి తదుపరి బిల్లు రానట్లయితే సంబంధితులపై చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు పేదవాడికి అన్ని పన్నులు, రవాణాచార్జీలు కలుపుకొని 230 రూపాయలకే సిమెంట్ బస్తా ఇచ్చే విధంగా సిమెంట్ కంపెనీలతో మాట్లాడి నిర్ణయించడం జరిగిందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా వివిధ దశల్లో ఉన్న వాటిని గుర్తించి 15 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ మొదటి విడతలో చేపట్టిన అసంపూర్తిగా ఉన్నవి కూడా దసరా లోపు పూర్తి కావాలని, నల్గొండ పట్టణంలో ఇందిరమ్మ టవర్స్ కింద 500 గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు దగ్గరలో ఇసుక ఎక్కడ దొరికితే అక్కడ నుండి ఇచ్చేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గతంలో ఇంటి పట్టాలకు భూములను గుర్తించి ఇంకా పంపిణీ చేయని వాటిని వెంటనే జాబితా రూపొందించి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ల పనితీరులో తప్పనిసరిగా మార్పులు కనిపించాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు ఎక్కడ చేయకూడదని అన్నారు. భూములకు సంబంధించి 45 దరఖాస్తులు తన లాగిన్ లోనే ఎక్కువ రోజులు ఉంచుకోవడంపై యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు తహసిల్దార్ ను వివరణ కోరాలని మంత్రి ఆదేశించారు. రీ సర్వేకు సర్వేయర్ల సమస్య ఉన్న చోట అవసరమైతే పక్క మండలాల నుండి సర్దుబాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. సర్వే నిర్వహించిన రోజే ఆన్లైన్లో రికార్డులు అప్డేట్ చేయాలని చెప్పారు. సర్వే వల్ల రెవెన్యూ రికార్డుల పూర్తి ప్రక్షాళన కలుగుతుందని, దీనివల్ల 90 శాతం పైగానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

### ప్రతి పేదవాడికి ఎంతో ముఖ్యం..

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఇల్లనేది ప్రతి పేదవాడికి ఎంతో ముఖ్యమని, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మిగిలిపోయిన, అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన ఇండ్లను దసరా లోపే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చేలా అధికారులు చూడాలని కోరారు. ఎల్ 1, ఎల్ టు, ఎల్ త్రీ సమస్యలు పరిష్కరించాలని, నల్గొండ పట్టణంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తో కోరారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి ద్వారా పేదవారికి సంబంధించిన నిజమైన భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన ఎల్ 3 మస్యలు పరిష్కరించాలన్నారు. నకిరేకల్ కు మంజూరైన జిల్లా కోర్టు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎల్ 3 సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ రిజిస్ట్రేషన్ కార్యాలయం, అలాగే అడవిదేవులపల్లి మండలంలో తహసిల్దార్ కార్యాలయాల మంజూరు, మిర్యాలగూడ మున్సిపాలిటీ అయినందున మిర్యాలగూడ కు ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ శాలిగౌరారం మండలం మాదారం చెరువు శిఖం భూమి ఆక్రమణ, ఇంద్రమ్మ ఇండ్లకు ఇసుక సమస్యను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ సాదా బైనమాల సమస్యల పరిష్కారంలో లింక్ డాక్యుమెంట్లు అడుగుతున్నారని, అలాగే ఆర్ఓఎఫ్ ఆర్ సమస్యలను పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ముగ్గు పోసుకున్న వారికి ఇండ్లు ఇవ్వాలని కోరారు.మరో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సాదా బైనామాల సమస్యలు పరిష్కారం కావడం లేదని, నక్ష మ్యాపులాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇందిరమ్మ ఇండ్ల ఎల్ 3 సమస్యలను సరళికృతం చేయాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరించాలని, అలాగే అటవీ ,అసైన్డ్ పట్టాల లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని, ఎల్ -3 సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశం ప్రారంభమైన వెంటనే రెవెన్యూ సిసిఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్ లు వారి వారి శాఖలకు సంబంధించిన అంశాలను వివరించారు. సమీక్షలో భాగంగా రెవెన్యూ శాఖ మంత్రి సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల నుండి కొంతమంది తహసిల్దారులతో రీసర్వేపై సమీక్షిస్తూ సర్వే జరుగుతున్న తీరు, సమస్యలు, ప్రజల నుండి వస్తున్న అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా సర్వే జరుగుతున్న గ్రామసభలకు హాజరుకావాలని ఆదేశించారు.నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, వారి జిల్లాలకు సంబంధించిన సమీక్షలో వారు తీసుకున్న చర్యలపై మంత్రులకు వివరించారు.ఉమ్మడి నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్టర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీలు, తహసిల్దారులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### నంగునూరు మండల బిజెపి అధ్యక్షుడు చౌడు చెర్ల వెంకట్రాంరెడ్డి



**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 29:**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నంగునూరు మండల బిజెపి అధ్యక్షుడు చౌడు చెర్ల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా శాఖ తరపున తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమంతేదీ 31- 8- 26 సోమవారం రోజున ఉదయం10:00 గంటలకు సిద్దిపేట ఆర్డీవో ఆఫీస్ ముందుకార్యక్రమానికిరైతుల పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపైన ధర్నా కలదని అనడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు ముఖ్యఅతిథిగా ధర్నాలో పాల్గొంటారు. అలాగే పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు,నిజాంబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ధర్నా కార్యక్రమం లో పాల్గొని కాంగ్రెస్ వైఖరిని ఎండ కడతారని తెలపడం జరిగింది.ఈ మహా ధర్నాకు నంగునూరు మండలం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు మరియు పార్టీ కార్యకర్తలు 22ఏ జాబితా లో నష్టపోతున్నవారు రావాలని తెలియజేయడం జరిగింది. 22 ఏ లో నష్టపోయిన ప్రతి ఒక్కరి తరఫున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రబారి గుండ్ల జనార్ధన్, తొడుకునూరి వెంకటేశం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రజనీకర్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి,జిల్లాకార్యదర్శియాజమల్లు,మండల ప్రధాన కార్యదర్శి బండి సతీష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి ,సతీష్ గౌడ్ రజనీకర్ రెడ్డి శ్రీకాంత్ గౌడ్, వస్తాదుల యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల మయమైన పీహెచ్సీ సెంటర్

### హెల్త్ ఆఫీసర్,సిబ్బంది నిర్లక్ష్యం రోగుల పాలిట శాపంగా మారిన వైనం




**అక్షర కలం సిద్దిపేట**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండల పరిధిలోని గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. నిత్యం వందలాది మంది రోగులకు వైద్య సేవ అందించాల్సిన ఈ ఆసుపత్రికి కనీసం రక్షణ కరువైంది. ఆరోగ్య కేంద్రం కిటికీలు అద్దాలు పగిలిపోవడంతో ఆసుపత్రి ప్రాంగణం మొత్తం కోతుల మయం అవుతుంది. కోతులు గుంపులు గుంపులుగా ఆసుపత్రిలోకి ప్రవేశించి వార్డులో స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో చికిత్స కోసం వచ్చే రోజులు గర్భిణీలు భారింతలు కోతుల దాడి భయంతో బిక్కుబిక్కుమంటు గడపాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం కోసం వచ్చి కొత్త రోగాలను కోరి తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే గట్ల మల్యాల పీహెచ్ఎస్సి కి తగిన రక్షణ కల్పించాలని కిటికీలను పునరుద్ధరించి కోతుల బారి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.

# నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించనున్న బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ జేఏసీ

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 29:**

సిద్దిపేటలో నిర్వహించిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జేఏసీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం మరియు జిల్లా అధ్యక్షులు తెల్జేరు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.జేఏసీ కార్యవర్గ సభ్యులు అందరం కలిసి తేదీ 6 సెప్టెంబర్ 2026 ఆదివారం 10 గంటల 30 నిమిషాలకు నూతనంగా ఏర్పడిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్యవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమం స్థలము టీచర్స్ భవనం పాత కలెక్టర్ ఆఫీస్ పక్కన హైదరాబాద్ రోడ్డు లో కార్యక్రమం జరుగుతుందని అన్నారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపల్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని అన్ని కుల సంఘాల కార్యవర్గ సభ్యులు,నాయకులు ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని ప్రతి మండల నాయకులు కూడా ప్రతి కుల సంఘాల నాయకులు రావాలని ఈసందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో కాముని నాగేష్,మాచవరం మహేందర్,తాళ్లపల్లి రాజు గౌడ్,వనం రమేష్,ప్రభురాజ్ గంగపుత్ర, పోతరాజ్ శంకర్,వంగ నరేష్,కోటగిరి చంద్రం గౌడ్,కరికే శ్రీనివాస్,రాజేష్ పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, సమయపాలనతో విధులు నిర్వహించాలి....

### - పోలీసు పరేడ్‌ను పరిశీలించిన డీఎస్పీ ప్రసన్న కుమార్....

**మెదక్, ఆగస్టు 29(అక్షరకలం)**



విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, అప్రమత్తతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ సూచించారు. జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన వారాంతపు పోలీసు పరేడ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పరేడ్‌లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది నుంచి డీఎస్పీ సెల్యూట్ స్వీకరించారు. అనంతరం డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా, అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. నేరాల నియంత్రణ, నేరస్తులపై చర్యలు తీసుకోవడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని తెలిపారు. పోలీసు శాఖ ప్రతిష్ఠను పెంచేలా వృత్తిపరమైన నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రతి పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. పోలీసు పరేడ్‌లు క్రమశిక్షణతో పాటు సిబ్బందిలో ఐక్యత, బాధ్యతాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ పరేడ్ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.... - మెదక్ కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్, ఆగస్టు 29(అక్షర కలం)**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 కిలోమీటర్ల రన్నింగ్ లో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసిన క్రీడాకారులు , క్రీడాభిమానులలో స్ఫూర్తిని ఉత్సాహాన్ని నింపిన మెదక్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని వెల్కమ్ బోర్డు చౌరస్తా నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు పురుషులకు ఐదు కిలోమీటర్ల రన్నింగ్, అలాగే మెదక్ కొత్త బస్టాండ్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు బాలికలకు రెండు కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. మన మెదక్ జిల్లాలో జాతీయ క్రీడ దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించుకోవడం శుభపరిణామం అని పేర్కొన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. క్రీడాకారుల విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. . క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడ లభిస్తాయి అన్నారు. అనంతరం ధ్యాన్చంద్ చౌరస్తా వద్ద ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ అహ్మద్ , స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ శివ,డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ మహేష్, ,పాల్గొని ధ్యాన్చంద్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగానివాళులర్పించారు అనంతరం క్రీడాకారులు క్రీడాభిమాను ఉద్దేశించి వక్తలు తమ సందేశాలను వినిపించారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, సమష్టి తత్వం పెంపొందించడమే లక్ష్యంగా పురుషులకు ఐదు కిలోమీటర్ల, బాలికలకు రెండు కిలోమీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదగా మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు,మెదక్ జిల్లా పాఠశాల క్రీడా సమైక్య కార్యదర్శి నాగరాజు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆనందం,ఫుట్బాల్ కోచ్ వినయ్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# వేలాదిగా హాజరై ప్రజా నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

### సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 29:**

సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి పూజల హరికృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరికృష్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. పూజల హరికృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు సిద్దిపేట పట్టణంలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో పేదలు, నిరుపేదలకు సహాయం చేయడంతో పాటు వివిధ స్వచ్ఛంద, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రజా సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలు హరికృష్ణ జన్మదిన వేడుకలకు ప్రత్యేకతను తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ గారు మాట్లాడుతూ, తన జన్మదిన వేడుకలకు హాజరై తనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై చూపిన ప్రేమ, అభిమానం, ఆప్యాయతలను ఎప్పటికీ మరువలేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మరింతగా ప్రజలకు సేవ చేయడానికి కృషి చేస్తానని హరికృష్ణ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఉన్న ఐదు మండల కేంద్రాల లో మండలాల అధ్యక్షులు ఏం సి చైర్మన్ వైస్ చైర్మన్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు మరియు అలాగే సిద్దిపేట పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆధ్వర్యం లో వివిధ ప్రాంతాల్లో జన్మదిన వేడుకలు, ఘనంగా నిర్వహించారు అలాగె కాంగ్రెస్ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు చేసి పూజల హరికృష్ణ పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఉన్న అభిమానం, ప్రజా సేవ పట్ల వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలిచాయి.



కార్యక్రమంలో పాల్గొన్న వారు: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంప మైందారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్, బొమ్మల యాదగిరి, కలిముద్దీన్ అహ్మద్, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, దాసంజన్న, అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, రూరల్ మండల నాయకులు గుర్రం అంజిరెడ్డి, రాములు, మైనారిటీ జిల్లా అధ్యక్షులు రషాద్, గాయశుద్దీన్,అర్షద్,కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్,టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్,వాహబ్, ఏఎంసీ వైస్ చైర్మన్ పవన్, బుస్స రాజశేఖర్,దేశెట్టి నరేష్,కేమ్మసారం రాజేష్ ఖన్నా,పవన్,నాగరాజు,దస్తగిరి,వినోద్,ఉప్పెరెట్ల సంతోష,లహరి,మార్క పద్మ,స్రవంతి,చోట అజమాత,ఏరాబోలు రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.అలాగే వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ డైరెక్టర్లు, సర్పంచులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పూజల హరికృష్ణ కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సంగారెడ్డిలో యు స్ ఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు

### సమావేశాల కరపత్రాలను విడుదల చేసిన యు స్ ఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందులాపురం మధు

### విద్యార్థి లోకం స్వచ్ఛందంగా తరలివచ్చి ప్లీనరీని జయప్రదం చేయాలని పిలుపు

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 29:**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18, 19, 20 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల కరపత్రాలను సిద్దిపేట జిల్లా అంబేద్కర్ చమన్ వద్ద యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందులాపురం మధు విడుదల చేశారు.ఈ సందర్భంగా చందులాపురం మధు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై యు ఎస్ ఎఫ్ ఐ నిరంతరం పోరాడుతోందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ల విడుదల కోసం సెక్రటేరియట్, కేంద్ర మంత్రుల ఇండ్ల ముట్టడి, ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు మరియు కలెక్టరేట్ ముట్టడి వంటి అనేక ఆందోళన కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించినట్లు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో విద్యారంగంలో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థల దోపిడీని అరికట్టేందుకు 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావడం, పెండింగ్ స్కాలర్‌షిప్ ఐ ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయించడం, పాలిటెక్నిక్ విద్యారంగ స్వతంత్రతను కాపాడుకోవడం మరియు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్లీనరీ సమావేశాలలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తెచ్చి పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా తరలివచ్చి సంగారెడ్డిలో జరిగే ఈ ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు గుడికందుల రవి, నాచారం శేఖర్, జిల్లా నాయకులు హేమంత్, ప్రవీణ్, రాకేష్, హరి, విజయ్, వాణి, అఖిల, సుప్రియ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

# భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి... ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయ ప్రాంగణంలోని గోదావరి కరకట్ట ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.46 కోట్ల వ్యయంతో గోదావరి పుష్కరాల కోసం పుష్కర ఘాట్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథులుగా భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్, హాజరై కొబ్బరికాయ కొట్టి ఘాట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయం, గోదావరి కరకట్ట ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. భద్రాచలం రామాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి,కు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,



హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, భవిష్యత్‌లో భద్రాచలానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ, శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయ కార్యనిర్వహణ అధికారి దామోదర్, తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ దొర, పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, చింతిర్యాల రవికుమార్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, గాడి విజయ్, వార్డు సభ్యులు చెంచు సుబ్బారావు, బొంత రమణ, బండారు శరత్, కావూరి గోపి, భూక్యా సుశీల, కారం దుర్గారావు, ఇలమల అశోక్, సున్నం ఈశ్వరి, సున్నం భూలక్ష్మి, ఇర్పా అనసూయ, యూత్ నాయకులు మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.




# పినపాక జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం.



అక్షర కలం/ పినపాక.

పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్స వాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత హాకీకి ప్రపంచ ఖ్యాతి తెచ్చిన మహనీయుడు మేజర్ ధ్యాన్ చంద్. 1905 ఆగస్టు 29న జన్మించారని, తన అద్భుతమైన స్టిక్ వర్క్ తో భారత్ కు వరుసగా 1928, 1932, 1936 ఒలింపిక్స్ లో బంగారు పతకాలు సాధించి పెట్టారు అని అన్నారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం ఆయన జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుతోందని తెలిపారు. అలాగే క్రీడా రంగంలో అత్యున్నత పురస్కారం ధ్యాన్ చంద్ పేరు మీదనే ఇస్తారని అందుకే ఆయనను 'హాకీ మాంత్రికుడు' అని పిలుస్తారని పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ వరలక్ష్మి మేడం, ఉపాధ్యాయులు రాంబాబు, రవి, ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానస బారి/మానస ఘాట్ కళాక్షేత్రం ప్రదర్శనను ప్రారంభించిన ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి బి రాహుల్,

అక్షర కలం / భద్రాచలం

ఈ ప్రత్యేక ప్రదర్శనను భద్రాచలం ( తెలంగాణ) ఐటీడీఏలోని ( ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్) ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ చేత ప్రారంభించడం సంతోషంగా ఉంది. నేషనల్ మ్యూజియం డైరెక్టర్ ఆఫ్ ఈ గ్రామ్స్ ప్రొఫెసర్ అమితాప్ పాండే,భోపాల్‌లోని ఇందిరా గాంధీ రాష్ట్రీయ మానవ్ సంగ్రహాలయలో ఆగస్టు నెలలో మాత్రమే జరిగే ప్రత్యేక ప్రదర్శన, మానస బారి/మానస ఘాట్, కళాత్మక వ్యక్తి కరణ కళా ప్రదర్శనను ప్రారంభించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు రాత్రి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ లో ఉన్న ఇందిరా గాంధీ రాష్ట్రీయ సంగ్రాహ నేషనల్ ట్రైబల్ మ్యూజియంలో ఆగస్టు



మాసంలో ప్రత్యేకంగా ప్రదర్శించబడే మానస భారీ/ మానస ఘాట్ కళాత్మక వ్యక్తి కరణ కళా ప్రదర్శనను ఇందిరా గాంధీ రాష్ట్రీయ సంగ్రాహ నేషనల్ ట్రైబల్ మ్యూజియం డైరెక్టర్ ఆఫ్ ఈ గ్రామ్స్ ప్రొఫెసర్ అమితాప్ పాండే మరియు మ్యూజియం అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిప్రారంభించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ బెంగాల్‌లోని బంకురా జిల్లా జానపద సంప్రదాయానికి చెందిన ఈ ప్రత్యేకమైన కళాఖండం కొబ్బరి చిప్పతో తయారు చేయబడిందని, జానపద విశ్వాసం, మతపరమైన సంప్రదాయం మరియు నాగదేవత మానస ఆరాధనకు సంబంధించిన సాంప్రదాయ హస్తకళకు అద్భుతమైన ఉదాహరణగా చెప్పుకోవచ్చని ఆయన అన్నారు. మానస భారీ అనేది కొబ్బరి చెప్పుతో తయారు చేయబడిన ఒక విలక్షణమైన జానపద కళాఖండం అని, దీనిని పశ్చిమ బెంగాల్లోని బంకుర జిల్లాలోని కొడకుని గ్రామము నుండి సేకరించినట్లు మ్యూజియం నిర్వాహకులు తెలిపారని ఆయన అన్నారు. ఈ కళాఖండం స్థానిక జానపద నమ్మకాలు మతపరమైన చిహ్నాలు కళాత్మక వ్యక్తికరణల యొక్క అందమైన సమన్వయాన్ని అందిస్తుందని బంకుర ప్రాంతం టెర్రకోట డోక్రా మట్టి శిల్పాలతో సహా గొప్ప జానపద మరియు హస్తకళల సాంప్రదాయాలకు ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియమును నేషనల్ మ్యూజియం తరహాలోనే పూర్తిస్థాయి హంగులతో తయారు చేస్తామని పిఓ వారికి తెలిపారు. అనంతరం నేషనల్ మ్యూజియం డైరెక్టర్ ఆఫ్ ఈ గ్రామ్స్ ప్రొఫెసర్ అమితాప్ పాండే మాట్లాడుతూ ప్రత్యేకంగా ఆగస్టు మాసంలోనే ప్రదర్శించే ఈ ప్రత్యేక ప్రదర్శనను తెలంగాణ రాష్ట్రం భద్రాచలం ఐటిడిఏ లోని (ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్) ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్ చేత ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రదర్శన ద్వారా పశ్చిమ బెంగాల్ యొక్క సాంప్రదాయ క్రాఫ్ట్ స్థానిక మత విశ్వాసాలు సహజ పదార్థాల సృజనాత్మక వినియోగం ప్రేక్షకులకు అందిస్తామని ఆయన అన్నారు. ఈ ప్రదర్శన మ్యూజియం యొక్క ఇంటిమేట్ గ్యాలరీ కాంప్లెక్స్ ఎగ్జిబిషన్ లోని సాంప్రదాయ జీవితం మరియు జానపద కళల వైవిధ్యాన్ని ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు.

ఒక్కొక్క రాష్ట్రంలో గిరిజనుల యొక్క సాంప్రదాయం కల్చర్ ప్రాంతాన్ని బట్టి సాంప్రదాయాలు గిరిజనులు ఆచరిస్తూ ఉంటారని అన్నారు. అనంతరం నేషనల్ మ్యూజియం డైరెక్టర్ మరియు సిబ్బంది ఐటీడీఏ పీవో మరియు సిబ్బందికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం అసిస్టెంట్ కీపర్లు డాక్టర్ పి శంకర్ రావు, డాక్టర్ సుదీప రాయి, డాక్టర్ రాజేంద్ర జరిమా, భద్రాచలం ఐటిడిఏ అధికారులు వేణు, మధుకర్, వీరాస్వామి, సిబ్బంది సూపల్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ విజయాలపై కార్మికుల హర్షం

**సమ్మె నోటీసు పై ఎఐటియుసి కీలక ఒప్పందాలు**

**కార్మికుల సమస్యలు పరిష్కరించడం ఎఐటియుసి తోనే సాధ్యం కేఓసి గేట్ మీటింగ్ లొ .డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య**

**కంపెనీ చర్చల్లో పాల్గొన్న కె సారయ్య ని ఘనంగా సన్మానించిన కేఓసి కార్మికులు**

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం కేఓసి లొ శనివారం ఉదయం షిఫ్ట్ లొ గేట్ మీటింగ్ ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్



అద్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ఎఐటియుసి ముందువరుసలో ఉంటుందని వారు అన్నారు. 31 డిమాండ్లతొ కూడిన సమ్మె నోటీసు కంపెనీ కి ఇవ్వడంతొ పలుమార్లు చర్చలు జరిపిన యాజమాన్యం 27-08-2026 న హైదరాబాద్ కేంద్రంగా ఆర్ఎల్సీ వద్ద సింగరేణి సంస్థ యాజమాన్యం, సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి యూనియన్ తో జరిగిన చర్చల్లో 22 అగ్రిమెంట్లు చేయడంజరిగిందని, ఏఐటీయూసీ సింగరేణిలో చరిత్ర తిరగరాసిన రోజు అని వారు అన్నారు. సింగరేణి కార్మికుల హక్కులు,సంక్షేమం కోసం ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసు నేపథ్యంలో యాజమాన్యంతో జరిగి చర్చల్లో పలు కీలక డిమాండ్లపై అంగీకారం కుదిరిందని, యాజమాన్యంతో కుదిరిన కీలక ఒప్పందాలను వారు కార్మికులకు వివరించారు. పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్, సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి ?20 లక్షలు, మెడికల్ బోర్డు, ట్రాన్స్‌ఫర్ నిబంధనల మార్పు, ప్రమోషన్లు, వైద్య సదుపాయాలు, ఖాళీ పోస్టుల భర్తీ, డిపెండెంట్ ఉద్యోగాల పెండింగ్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై సింగరేణి యాజమాన్యం అంగీకరించిన అంగీకారాలను కార్మికులకు వివరించారు. ఏఐటీయూసీ పోరాటం ద్వారా కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని వారు అన్నారు. భవిష్యత్తులో కూడా రాజీలేని పోరాటాన్ని కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల న్యాయమైన ఒప్పందాలకు కార్మికులు హర్షం వ్యక్తం చేశారు కీలక ఒప్పందాల్లొ పాల్గొన్న కె సారయ్య గారిని కార్మికులు ఘనంగా సన్మానించారు అనంతరం కార్మికులు ఒకరి ఒకరు మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ సహయ కార్యదర్శి కోంగర వేంకటేశ్వర్లు, ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్, నాయకులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, షెక్ సర్వర్, జివి శ్రీనివాస్, మనోజ్ కుమార్, భూక్యా బాలు, అజ్మీరా కిషోర్, రెడ్డి సాంబశివరావు, బండి సీతారాములు, రంజిత్ కుమార్, వేంకటనర్సయ్య,గుగులొత్ దల్ సింగ్, హూసేన్, మైఖేల్, కోటయ్య, భద్రూ, ఎండి యాకుబ్, వీనీత్ కుమార్, నాగేందర్, అహ్మద్, వినయ్ బాబు, గుత్తి వేంకటేశ్వర్లు, షెక్ వలి మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మాంటిస్సోరి హై స్కూల్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు.



అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

హాకీ దిగ్గజం హాకీ విజార్డ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ఇల్లందు ప్రముఖ మాటిస్సోరి హై స్కూల్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఒక పండుగ లాగా శనివారం హై స్కూల్ ఆవరణలో నిర్వహించారు. క్రికెట్, రన్నింగ్, కబడ్డీ, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, త్రో బాల్, ఆర్చరీ, షార్ట్ పుట్, ఇతర జాతీయ క్రీడలకు సంబంధించిన వివిధ రకాల భంగిమలతో విద్యార్థిని విద్యార్థుల చే ఒక్కొక్క టేబుల్ పై ఒక్కొక్కరిని నిలబెట్టి స్పోర్ట్స్ డ్రెస్ తో క్రీడను గుర్తించే విధంగా తెలిపే విధంగా భంగిమలతో ప్రదర్శించడాన్ని పలువురు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు. విద్యార్థులచే మాస్ డ్రిల్లింగ్ తో పాటు ఫిట్నెస్ కు సంబంధించిన వివిధ ఎక్సర్సైజులను చేయించారు. మేజర్ ధ్యాన్చంద్ భారతదేశానికి మూడు బంగారు పథకాలు అందించారని ఈ సందర్భంగా భారతదేశ ప్రభుత్వం మేజర్ ధాన్చంద్ పేరు మీద ఖేల్ రత్న, అర్జున్ అవార్డు, ద్రోణాచార్యా అవార్డులను క్రీడాకారులకు అందించి సత్కరిస్తారని మాంటిస్సోరి యాజమాన్యం పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**మేజర్ ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళి**

**క్రీడలతోనే క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనం: జిల్లా యువజన ఽ క్రీడల అధికారి డా. ఓ. జ్యోతి**

అక్షర కలం/ మహబూబాబాద్:

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు, “ఖేలేగా భారత్ -- జీతేగా భారత్” నినాదంతో ఆగస్టు 28 నుండి 30 వరకు నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మహబూబాబాద్‌లోని టి.జి.ఎం.ఆర్.ఎస్ (ఁ+వీ=ా) బాలుర పాఠశాల--1లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన ఽ క్రీడల అధికారి డా. ఓ. జ్యోతి హాజరై మాట్లాడారు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి మరియు శారీరక దృఢత్వం అలవడతాయన్నారు. ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ఆటలు ఎంతో దోహదపడతాయని,విద్యార్థులు క్రీడలను కెరీర్‌గా ఎంచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# పర్యవేక్షణతో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలి**

**రూ. 95.50 లక్షల సుడా నిధులతో రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షణతో నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 42వ డివిజన్‌లో రూ. 95.50 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి వర్యులు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో చేపట్టి, పదికాలాల పాటు మన్నికగా ఉండే విధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే పనులు మరింత నాణ్యతగా పూర్తవుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. నగరంలో విశాలమైన రహదారులు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని మంత్రి పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న మంత్రి, పరిశుభ్రత వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం కావాలి

**అవార్డు పూర్తయిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ.**
**సాగునీటి విడుదల విషయంలో స్పష్టతతో ముందుకెళ్లాలి.**
**అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి.**
**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే.**

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

జిల్లాలో పురోగతిలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, అవార్డు పూర్తయిన రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి ఇంకా అవసరమైన భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల వారీగా వివిధ మండలాల పరిధిలో సేకరించాల్సిన భూములపై



సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి పారుదల, రెవిన్యూ, భూ సేకరణ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేందుకు సహకరించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించినప్పటికీ జిల్లాలో వివిధ రిజర్వాయర్ల పరిధిలో కొంతమంది రైతులు వరి సాగు చేయడం జరిగిందన్నారు. జూరాల కుడి కాలువ పరిధిలో ఉన్న చివరి డిస్ట్రిబ్యూటర్స్ వరకు నీటి సరఫరాపై సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పష్టతతో ఉండాలన్నారు. పంట చేతికి వచ్చేవరకు రైతులు నష్టపోకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ముందుకెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల భూసేకరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. సంబంధిత శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేసి నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలోని వివిధ ప్యాకేజీల్లో ఇంకా చేయాల్సిన భూసేకరణను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. గట్టు ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూసేకరణ కూడా వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో జూరాల ప్రాజెక్టుకే కొద్ది రోజులుగా నిరంతరం ఇన్ఫ్లో ఉండడం వలన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా పలు రిజర్వాయర్లను నింపుకోవడం జరుగుతుందన్నారు. జూరాల కుడి కాలువతో పాటు వివిధ రిజర్వాయర్ల పరిధిలో కొందరు రైతులు తమ పొలాల్లో వరి సాగు చేసినప్పటికీ సరైన ప్రణాళికను అవలంబిస్తే పంటలు చేతికొచ్చే వరకు సాగునీరు అందించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్నేళ్లుగా జిల్లాలోని రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా ఖరీఫ్, రబీ సీజన్లను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నప్పటికీ జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న జలాశయాల నుంచి వరద రావడంతో జిల్లాకు మేలు జరుగుతోందన్నారు. రైతులు ఆరుతడి పంటలతోనూ ప్రయోజనం పొందేలా ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగం అవగాహన కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఇరిగేషన్ సిఈ రహీముద్దీన్, ఎస్ఈ కేశవరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, పలు మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# ఏఎస్సై కన్నయ్యకు పోలీసు అధికారిక లాంఛనాలతో ఘన వీడ్కోలు



గద్వాల్ టౌన్ అక్షరకలం:

జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసు శాఖలో ఏఎస్సైగా విధులు నిర్వహించిన కన్నయ్యకు శనివారం పోలీసు అధికారిక లాంఛనాలతో ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు. ఇటీవల తిరుపతి దైవదర్శనానికి వెళ్లిన ఆయన కొండపైకి మెట్ల మార్గంలో వెళ్తుండగా గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే.జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కన్నయ్య అంత్యక్రియలను పోలీసు అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ తరపున అధికారులు, సిబ్బంది ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం నిర్వహించి అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. కన్నయ్య సుదీర్ఘకాలం పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ అంకితభావంతో సేవలందించారని ఈ సందర్భంగా అధికారులు, సహచర సిబ్బంది గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి జిల్లా పోలీసు శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. కన్నయ్య కుటుంబ సభ్యులకు అధికారులు, సిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకున్న జనసేన జిల్లా ఇన్‌చార్జి బాసు చిన్న తిమ్మప్ప



గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని ప్రసిద్ధ శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని శనివారం గద్వాల జిల్లా జనసేన పార్టీ ఇన్‌చార్జి బాసు చిన్న తిమ్మప్ప ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, జిల్లా అభివృద్ధి సజావుగా సాగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులతో కొద్దిసేపు ముచ్చటించి, ఆలయ విశేషాలను తెలుసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. వీరి వెంట జనసేన పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యా, మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు.

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

శనివారం ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు /జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం,తాగునీరు, పరిశుభ్రత తదితర సౌకర్యాలను పరిశీలించి, ప్రిన్సిపాల్, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు,వారి ఆరోగ్యం,భద్రత,సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతగా, పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వంటశాల మరియు భోజనశాల



పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తాగునీరు,వసతి గృహాలు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన.. హామీలకు మంగళం!

గద్వాల్ టౌన్ అక్షరకలం:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఆ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలకు నిరసనగా సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాసు హనుమంతు నాయుడు పాల్గొని నిరసన కార్యక్రమాలపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల హామీలను అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులు గడిచినా వాటిని నెరవేర్చడంలో విఫలమైందని




ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమిటి? వాటిలో ఎన్ని అమలయ్యాయి? ఇంకా ఏ హామీలు పెండింగ్‌లో ఉన్నాయి? అనే అంశాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్‌పై ఉందన్నారు.పార్టీ చేపట్టే నిరసన కార్యక్రమాలను కేవలం పార్టీ కార్యక్రమాలుగా కాకుండా ప్రజా సమస్యలతో ముడిపెట్టి నిర్వహించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు తమ తమ ప్రాంతాల్లో ప్రజలతో మమేకమై ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్. కేశవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కౌన్సిలర్లు టీఎన్ఆర్. జగదీష్, దుబ్బన్న, గువ్వల గోపాల్, మోహన్ యాదవ్, నరసింహులు, పటేల్ జనార్ధన్ రెడ్డి, అల్లాపాడు ప్రతాప్, సూర్య గౌడ్, కోటేష్, చిత్తరి కిరణ్, రాము, కురువ పల్లయ్య, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, బీచుపల్లి, వెంకటేష్ నాయుడు, రాముడు, తిమ్మప్పతో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిడుగు సేవలు చిరస్మరణీయం.

గద్వాల్ టౌన్ అక్షరకలం:

వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషా వికాసానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాషా అన్నారు. శుక్రవారం కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాషా అధ్యక్షత వహించగా, ఆయనతో పాటు అధ్యాపక




బృందం గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రజల నిత్య జీవితంలో ఉపయోగించే సరళమైన వ్యవహారిక భాషను ప్రోత్సహించేందుకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు.గ్రాంథిక భాష స్థానంలో విద్యార్థులు, సామాన్య ప్రజలు సులభంగా అర్థం చేసుకునే వ్యవహారిక భాషను తీసుకురావడంలో గిడుగు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. విద్యాబోధన కూడా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే భాషలోనే కొనసాగాలని ఆయన సూచించారని గుర్తుచేశారు. తెలుగు భాషను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలన్న గిడుగు ఆలోచనలు నేటికీ ఆదర్శప్రాయమని అన్నారు.తెలుగు భాష పరిరక్షణతో పాటు దాని అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. భాషను కేవలం పాఠ్యాంశంగా కాకుండా నిత్య జీవితంలో విస్తృతంగా వినియోగించినప్పుడే దాని ప్రాధాన్యత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. చంద్రమోహన్, సీనియర్ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. సురేందర్ రెడ్డి, డాక్టర్ కే. సత్యన్న, తెలుగు విభాగాధిపతి ఎంహెచ్. నాగభూషణం, తెలుగు అధ్యాపకులు ఎస్. శంకర్, వెంకటేశ్వర్లు, నారాయణ, పెద్ద వెంకటేష్, రాజేష్, మహమ్మద్ రఫీక్, వహీద్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్మిట్ రూమ్‌ల చాటున 'మద్యం' మాయాజాలం.

**అధికారుల నిఘా ఏది?**
**అనుమతులు లేకుండానే విక్రయాలు.. పట్టించుకోని అబ్కారీ శాఖ?**
**ఫర్మిట్ రూమ్‌ల చాటున తెల్లవారుజామున నుంచే మద్యం అమ్మకాలు**

గద్వాల్ టౌన్ అక్షరకలం:

గద్వాల జిల్లాలోని అబ్కారీ శాఖ అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు అందడం ఒకవైపు.. అదే సమయంలో జిల్లా కేంద్రంలో మద్యం విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయన్న ఆరోపణలు మరోవైపు చర్చనీయాంశంగా మారాయి. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అక్రమ మద్యం విక్రయాలపై ఎందుకు దృష్టి సారించడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.గద్వాల జిల్లా కేంద్రంలోని పలు మద్యం దుకాణాల వద్ద నిర్ణీత సమయాలకు ముందే మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా జిల్లా అబ్కారీ కార్యాలయానికి సమీపంలోని ప్రాంతాల్లోనే తెల్లవారుజామున మద్యం విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు గుర్తించకపోవడం విమర్శలకు తావిస్తోంది.పాత కూరగాయల మార్కెట్ సమీపంలోని ఓ మద్యం దుకాణం, మేలచెర్వు చౌరస్తాలోని మరో మద్యం దుకాణం వద్ద ఫర్మిట్ రూమ్‌ల చాటున నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫర్మిట్ రూమ్‌లకు ఉన్న అనుమతులను అడ్డుపెట్టుకుని బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం ఉన్నప్పటికీ అబ్కారీ అధికారులు తరచూ తనిఖీలు ఎందుకు నిర్వహించడం లేదన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. జిల్లా కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉందన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అందులో అబ్కారీ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది కూడా ఉండటం తెలిసిందే. అయితే ఉత్తమ సేవలకు గుర్తింపు పొందిన శాఖ పరిధిలోనే నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై అధికారులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మద్యం దుకాణాల వద్ద నిబంధనలు ఉల్లంఘించి విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై అబ్కారీ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అనుమతించిన సమయాల్లోనే మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు తేలితే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఇంటర్ విద్యార్థులకు టీసీలు ఇవ్వాలని కళాశాల ఎదుట ధర్నా

## నేడు టీసీలు ఇవ్వకపోతే రిలే నిరాహార దీక్షకు దిగుతాం



**జమ్మికుంట, ఆగస్టు 29 (అక్షర కలం):**

జమ్మికుంటలోని విస్‌డమ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా యాజమాన్యం తిప్పించుకుంటోందని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే టీసీలు అందించాలని నాయకులు డిమాండ్ చేశారు.కళాశాల విక్రయం అనంతరం టీసీల కోసం పలుమార్లు తిరుగుతున్నా యాజమాన్యం సరైన సమాధానం ఇవ్వడం లేదని గట్టు సాయిరాం, జవ్వాజి అనిల్ ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు కళాశాల యాజమాన్యంతో చర్చించారు. ఆదివారం ఉదయం 10 గంటల తర్వాత టీసీలు అందజేస్తామని యాజమాన్యం లిఖితపూర్వక హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. హామీ అమలు చేయకపోతే రిలే నిరాహార దీక్ష చేపడతామని నాయకులు హెచ్చరించారు.

# పదో తరగతి టాపర్లకు నగదు పురస్కారాలు




**జమ్మికుంట,ఆగస్టు29 ( అక్షర కలం ):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందించారు. పూర్వ విద్యార్థులు పింగళి వెంకటరెడ్డి, మార్క విజయ్ ప్రకాష్, డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డి, అయిత శ్రీనివాస్, అమృత సురేష్ 2015 నుంచి ఏటా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది దొంకటి సాక్షితకు రూ.5 వేలు, దొడ్డే రణవర్ధన్‌కు రూ.3 వేలు, మైస అక్షిత్‌కు రూ.2 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థుల భవిష్యత్ విద్యకు సహకరిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయులు, కౌన్సిలర్ సుజాత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



**కరీంనగర్,ఆగస్టు29 ( అక్షర కలం ):**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నోటీసుల జారీ, ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారంపై సమీక్షించారు. కరీంనగర్ నుంచి కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొన్నారు.పెండింగ్‌లో ఉన్న నోటీసులను సంబంధిత వ్యక్తులకు త్వరగా అందజేయాలని, నోటీసు అందిన 7 రోజుల అనంతరం విచారణ చేపట్టాలని సూచించారు. అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాలను రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాల న్నారు. క్లెయిమ్స్, అభ్యంతరాల స్థితిని రోజువారీగా నోటీసు బోర్డులో అప్‌డేట్ చేయాలని, ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఎఫ్‌ఎల్‌ఎన్ లక్ష్యసాధనకు సమష్టిగా కృషి చేయాలి



**కరీంనగర్, ఆగస్టు29 ( అక్షర కలం ):**

జిల్లాలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్‌ఎల్‌ఎన్) ప్రగతిని వేగవంతం చేసి రాష్ట్రంలో జిల్లా అగ్రగామిగా నిలిచేలా అధికారులు, ఉపాధ్యాయులు సమష్టిగా పనిచేయాలని జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ పిలుపునిచ్చారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన బేస్‌లైన్ టెస్ట్ ఫలితాలపై సమగ్రంగా సమీక్షించారు. వివిధ సబ్జెక్టుల్లో, సామర్థ్యాల్లో విద్యార్థుల ప్రగతిని పరిశీలించి, వెనుకబడిన సామర్థ్యాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. కాంపిటెంట్ పాఠశాలల ఉపాధ్యాయులకు త్వరలో ఓరియంటేషన్ నిర్వహించి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఎఫ్‌ఎల్‌ఎన్ లక్ష్యసాధనే ప్రధాన లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని అన్నారు. ఏకరూప దుస్తులు, జిల్లా పరీక్షలు, అపార్, స్పర్శ్ అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన విద్య అందితేనే విద్యార్థుల సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, ఏఎంఓ శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్

# విద్యా కార్యక్రమాల అమలుపై నెలవారీ సమీక్ష

**రంగారెడ్డి అక్షర కలం**

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ( ఐ డి ఓ సి )లో శనివారం నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న వివిధ విద్యా కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ముఖ్యంగా ఫ్లన్ (ఫౌండేషనల్ లీటరసీ అండ్ నూమట?రేసీ ), లిప్ ,ాూశూ, అకాడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ద్వారా నిర్వహిస్తున్న తనిఖీలు, అలాగే ప్రీ- ప్రైమరీ విద్యకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల మెరుగుదల, విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుదల తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు గారు, వివిధ మండలాల నుండి హాజరైన ఎంఈఓ లు (మండల విద్యాశాఖ అధికారులు), కాంప్లెక్స్ హెచ్‌ఎంలు (కాంప్లెక్స్ హెచ్‌ఎంఎస్ ) పాల్గొన్నారు.



# ఉత్తమ క్రీడాకారులుగా తీర్చి దిద్దేది వ్యాయామ ఉపాధ్యాయులే

## .....లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రసాద్



**రాయికల్ ఆగస్టు 29(అక్షర కలం):**

జాతీయ క్రీడ దినోత్సవం,తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు,తెలుగు పండితులను శాల్వ మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాయికల్ బాయ్స్ హై స్కూల్ లో బాస్కెట్ బాల్ పూర్వ క్రీడాకారుల సహకారంతో 15 వేల రూపాయలతో బాస్కెట్ బాల్ కోర్టు లో రింగ్స్,కలర్లు, బాస్కెట్ బాల్ ను అందించి కోర్టును ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వాసం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చి దిద్దేది వ్యాయామ ఉపాధ్యాయులే నని అన్నారు. క్రీడలు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంచడమేకుండా స్నేహ భావాన్ని , గెలుపు ఓటములను తట్టుకునే మానసిక దృఢాన్నిస్తాయన్నారు. అలాగే పోలీస్, ఆర్మీ, ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ఉద్యోగాలకు పాఠశాల క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సెక్రెటరీ కనపర్తి శ్రీనివాస్, ట్రెజరర్ మురళి గౌడ్, మ్యకల రమేష్ ,బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్ ,మచ్చ శేఖర్ ఆడేపూ రాంప్రసాద్, కురుమ సుదర్శన్ రెడ్డి ,బాలే నిఖిల్ ,సాంబార్ శ్రీను, పులి రమేష్ సామల్ల సత్యనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**రంగారెడ్డి అక్షర కలం**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ా×= ప్రక్రియలో భాగంగా కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందికి సోమవారం వరకు అవసరమైన శిక్షణ అందించి, శిక్షణ అనంతరం బుధవారం నుంచి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫార్మ్‌లకు సంబంధించిన ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయడంతోపాటు, మండల స్థాయి వరకు పనులను సమన్వయంతో పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఈఆర్‌ఓ కార్యాలయాల పరిధిలో క్లస్టర్ స్థాయిలో సిబ్బందికి బాధ్యతలు కేటాయించి, అవసరమైన ప్రాంతాల్లో అదనపు బృందాలను ఏర్పాటు చేసి కార్యాలయం నుంచి పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే, పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో అవసరమైన సమన్వయం, బాధ్యతల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్న సిరిసిల్ల

# ఎం ఎస్ ఐ నుండి ఎస్సై గా పదోన్నతి:

## - సాయిబాబా కి ఘనంగా సన్మానం




**నారాయణపేట, ఆగస్టు, 29 (అక్షర కలం)**

ఉట్కూరు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తించిన యం. సాయిబాబా సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా పదోన్నతి పొంది నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఉట్కూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేష్ మరియు పోలీస్ సిబ్బంది సాయిబాబాను పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. పదోన్నతి పొంది కొత్త బాధ్యతలు చేపడుతున్న సాయిబాబాకు వారు శుభాకాంక్షలు తెలిపారు. సాయిబాబా పోలీస్ శాఖలో అందించిన సేవలను ఈ సందర్భంగా సిబ్బంది అభినందించారు. భవిష్యత్‌లో కూడా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఎఫ్ ఎల్ ఎన్ నాణ్యమైన అమలుతోనే విద్య ప్రమాణాలు పెంపు:



**నారాయణపేట, ఆగస్టు,29(అక్షర కలం)**

నారాయణపేట: జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పునాది అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానం సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి డా. గోవిందరాజుల సమక్షంలో మండల విద్యాశాఖాధికారులు, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాలాధ్యక్షులు పాల్గొన్నారు. కలెక్టర్ ఎఫ్ ఎల్ ఎన్, కార్యక్రమాలను నాణ్యంగా అమలు చేయాలని, వెనుకబడిన పాఠశాలలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి ఉపాధ్యాయులకు నిరంతర అకడమిక్ మద్దతు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో మొదటి మూల్యాంకన ఆధారంగా లక్ష్యాలు నిర్ధేశించి ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు "ఎఫ్ ఎల్ ఎన్ సమర్థన కాలం" నిర్వహించాలని సూచించారు. తెలుగు పఠన నైపుణ్యాలు కేవలం 9 శాతం మాత్రమే నమోదైనందున తెలుగు, ఇంగ్లీషులో సమయపాలన పఠన అభ్యాసం పెంచాలని, ఉపాధ్యాయ పాఠ్యా సూచికలు, విద్యార్థి పనితీరు పుస్తకాలు, అకడమిక్ మార్గదర్శకాలు మరియు మాంసం లక్ష్యాల ప్రకారం ఫోకస్ చేసి విద్యార్థుల అభ్యాసాన్ని ట్రాక్ చేయాలని సూచించారు. స్టూడెంట్ డ్రాప్ బాక్స్ పెండింగ్స్, యు డైస్ వివరాల నవీకరణలు, మధ్యాహ్న భోజన తనిఖీలు వంటి పర్యవేక్షణ చర్యలను వేగవంతం చేయమన్నారు.

# మరికల్ మండలంలో డీసీఎస్ పంటల బుకింగ్,:

## - ఎరువుల విక్రయాలపై జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలన:

**నారాయణపేట, ఆగస్టు,29(అక్షర కలం)**

మరికల్, 29 ఆగస్టు: జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ సాక్రియా నాయక్ మరికల్ మండలంలోని మరికల్, తీలేరు గ్రామాల్లో డీసీఎస్ (డిసిఎస్) పంటల బుకింగ్ సర్వేని గాను, ఎరువుల విక్రయ కేంద్రాన్ని గాను పరిశీలించారు. వారు రంగస్థల సమీక్షలో రైతులతో గుర్తింపు పొందిన పంటల వివరాలను క్షేత్రంగా సరిచూసి ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.

అఫీసర్ సూచనలు:

డీసీఎస్ పంటల బుకింగ్ సర్వేలో పొరపాట్లు లేకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలి.మిగిలిన ప్రాంతాల్లో వాలంటీర్ల సహకారంతో పంటల బుకింగ్ ను త్వరగా సమాప్తం చేయాలి.బుకింగ్ సమయంలో రైతుల నమోదు వివరాలను ఖచ్చితంగా ధృవీకరించాలి.

ఎరువుల విక్రయ కేంద్ర పరిశీలన:

జిల్లా అధికారి ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు మరియు బిల్లుల సరఫరాను పరిశీలించారు. ఎరువులు నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించాలి, అన్ని అమ్మకాలకు బిల్లులు తప్పక ఇవ్వాలనీ డీలర్‌కు సూచించారు.

డిజిటల్ బుకింగ్ అవగాహన:

అధికారి ఎఫ్,ఎఫ్,ఎస్, (ఫార్మర్ వర్క్ ఫర్టిలైజర్ సెల్,) డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఎరువుల ముందస్తు బుకింగ్ విధానాన్ని రైతులకు వివరించారు. రైతులు డిజిటల్‌లో బుక్ చేసుకుని, పొందిన క్యూ ఆర్ కోడ్/బుకింగ్ వివరాలు భద్రపరచుకుని, సంబంధిత అధీకృత కేంద్రం నుంచి ఎరువులను పొందాలని చెప్పారు. ఇది సరఫరాలో పారదర్శకత పెంచుతుందని చెప్పారు.

ఫర్టిలైజర్ వినియోగ సూచనలు:

రైతులకు పంట అవసరానికి అనుగుణంగా భూసార పరీక్షలు చేయించి, సమతుల్యంగా ఎరువులు వాడాలని సూచించారు. యూరియాతోపాటు ఇతర పోషకాలను సరైన మోతాదులో వాడితే నేల ఆరోగ్యం రక్షించబడుతూ దిగుబడి మెరుగవుతుందన్నారు.

పరిశీలనలో పాల్గొనిన వారు:

మరికల్ మండల వ్యవసాయ అధికారి షేక్ మొయిజూర్ రెహమాన్, ఏఈఓ వహీదా బేగం తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29:**

ప్రభుత్వం చేపట్టిన జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం కుందారం గ్రామ పంచాయతీలో జలసిరి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పంట కుంట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, భూగర్భ నీటిమట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పంట కుంట పనులలో పాటించాల్సిన జాగ్రత్తలు, పనుల పురోగతి అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులతో పాటు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన వ్యక్తులు సంబంధిత స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎపిఓ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, టిఎ, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ



**మందమర్రి, ఆగస్టు 29 అక్షర కలం:**

పట్టణంలోని కళ్యాణిఖని ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు పరీక్షలు ఎంతో ముఖ్యమైనవని, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తమ వంతు సహాయంగా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహాయం చేయాలనుకునే దాతలు, సేవాభిమానులు సొసైటీని సంప్రదించాలని, వారి సహకారాన్ని అవసరమైన వారికి చేరేలా సద్వినియోగం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఇంచార్జ్ రజిత, సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, ఎండి జావిద్ పాషా, అన్వేష్, సూర్య, ఇమామ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

## ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మోకెనపల్లి శ్రీనివాస్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29:**

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మోకెనపల్లి శ్రీనివాస్ తెలిపారు. శనివారం జిల్లాలోని కన్నెపల్లి మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మోకెనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, తపస్ సంఘం లో చేరి జాతీయ భావ ప్రేరిత ఉపాధ్యాయ సంఘ నిర్మాణంలో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలని కోరారు. 51 శాతం ఫిట్మెంట్ తో పి ఆర్సి ని, పెండింగ్ లో ఉన్న 6 డిఏ లు వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీరాములు, మండల అధ్యక్షులు గాజుల రాజేశ్వర్ శశి కుమార్ లు పాల్గొన్నారు.

# శిరీష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ విప్ నల్లాల ఓదెలు

**మందమర్రి, ఆగస్టు 29 అక్షర కలం:**

పట్టణంలోని 17వ వార్డుకు చెందిన మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆఖరి శిరీష్ మాతృమూర్తి ఆఖరి అమ్మక్క మృతి చెందిన నేపథ్యంలో మాజీ చెన్నూరు



శాసనసభ్యులు, మాజీ విప్ నల్లాల ఓదెలు శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ, శిరీష్ మాతృమూర్తి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29:**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎఈఆర్ఓ లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 1 లక్ష 70 వేల 967 నోటీసుల జనరేట్ చేయబడి 32 వేల 183 నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. 394 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29:**

ప్రజా ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, లక్షెట్టిపేట మండల తహశీల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, లక్షెట్టిపేట మండల కేంద్రం నుండి అత్యవసర వైద్య సేవల నిమిత్తం వెంటిలేటర్ సౌకర్యం కలిగిన అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సామాజిక ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, వైద్య సేవలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం అంబులెన్స్ ఏర్పాటు కొరకు కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం రామచందర్ రావు వాహనాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన చర్యలతో మంచిర్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను నిమిత్తం అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, ప్రతిమ ఆసుపత్రి ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సవాళ్లను స్వీకరించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29:**

విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా స్వీకరించి, సరైన మార్గంలో పయనిస్తూ తమ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడి పేటలో గల కేంద్రీయ విద్యాలయంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గతంతో పోల్చితే కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం సంతోషంగా ఉందని, ప్రస్తుతం 600 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఒకే వేదికపై కలిసి చదువుకోవడం, పరస్పరం నేర్చుకోవడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు క్రీడలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులలో సమగ్ర వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాల జీవితం భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసే వేదిక అని తెలిపారు. జీవితంలో లక్ష్యాలను సాధించడం కొరకు సరైన మార్గంలో పయనించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యతో పాటు సంగీతం, నృత్యం, క్రీడలు, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ రంగాలలో పాల్గొనడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, కేంద్రీయ విద్యాలయాలలో చిన్న వయసు నుంచే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అభినందనీయమని, జీవితంలోని ప్రతి రంగంలోనూ నాయకత్వ లక్షణాలు అవసరమని తెలిపారు. 5--6 సంవత్సరాల వయసు నుండి పిల్లలలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావనలను పెంపొందించాలని తెలిపారు. కేంద్ర విద్యాలయాల విధానం దేశవ్యాప్తంగా విద్యార్థులకు బహుభాషా, బహుసాంస్కృతిక, బహుప్రాంతీయ వాతావరణాన్ని కల్పిస్తుందని, కుల, మత, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయక వాతావరణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకూడదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబంతో పాటు గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను మంచి విద్యాసంస్థలలో చదివిస్తున్నారని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955